# 18న ఖమ్మంలో కంటి వెలుగు ప్రారంభం

**రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**



వివరాలు మెయిన్‌లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 17, జనవరి 2023 16 పేజీలు



2లో...

## వంద ఎకరాల్లో.. 5లక్షల మందితో

- 448 ఎకరాల్లో 20 పార్కింగ్ స్థలాలు
- 13 నియోజకవర్గాల నుండే జన సమీకరణ
- జనం వస్తామంటున్నా వాహనాలు సమకూర్చలేకపోతున్నాం
- యాదాద్రి దర్శనం అనంతరం ఖమ్మం రానున్న సీఎంలు
- బీఆర్ఎస్ జాతీయ మహా సభ వివరాలను వెల్లడించిన మంత్రి హరీశ్‌రావు
- బీజేపీలో చేరితే గోతిలో పడ్డట్లేనని వ్యాఖ్యలు

**ప్రభాతవార్త, ఖమ్మం :** ఈ నెల 18న జరుగనున్న భారీ బహిరంగ సభకు వంద ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్నామని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. 448 ఎకరాల్లో 20 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామన్నారు. సభకు ఐదు లక్షల మంది పైగా ప్రజలు హాజరుకానున్నారని, ఒక్క ఖమ్మం జిల్లా నుంచే 3లక్షలకు పైగా వస్తారని అంచనా వేస్తున్నామని అన్నారు.సోమవారం ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభ సన్నాహక సభలో పాల్గొన్న ఆయన అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సభ ఏర్పాట్ల వివరాలను మీడియాకు వివరించారు.

## ఇది.. నా అడ్డా

**హ్యాట్రిక్ కొట్టాకే ఎట్టైనా పోతా**

- ఇంకా దంచాల్సినోళ్లు ఉన్నారు
- ఖమ్మం వదిలేది లేదు.. కూకట్‌పల్లి పోయేదీ లేదు..
- ఫేక్ వార్తలపై మంత్రి పువ్వాడ ఫైర్



వివరాలు 2లో..

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త** ఖమ్మం వదిలి కూకట్‌పల్లికి వెళ్తున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న అసత్య కథనాలపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మండిపడ్డారు. చేయాల్సిన అభివృద్ధి అంతా ఇక్కడ చేసి.. కూకట్‌పల్లి వెళ్లాల్సిన అవసరం తనకేముందని అన్నారు. సోమవారం ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభ సన్నాహక సమావేశంలో మంత్రి ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒక వేళ వెళ్లాల్సి వస్తే ఇక్కడ హ్యాట్రిక్ కొట్టి.. ఇక్కడ కొందరిని కూకటి వేళ్లతో సహా పీకి మరీ వెళ్తానని అన్నారు.

కూకట్‌పల్లి పనికిమాలిన గ్యాంగ్ కొంత మంది ఉన్నారని, వారు తనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఎవరు ఎన్ని చేసినా ఇంకా దంచాల్సింది ఉందని దంచిన తర్వాతనే ఇక్కడ నుంచి వెళ్తానని



## ఆగని అడ్డదారి

**అధికారుల పర్యవేక్షణలో గోప్యత**

2లో..

- ఇసుక మాఫియాతో మైనింగ్ అధికారి మిలాఖత్ ..?
- రేగుబల్లి టూ భద్రాచలం జీరో దందా
- చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ
- వేబిల్లుకు మించి బకెట్ కొట్టు ... వెయ్యి పట్టు .. ?
- కంటి చూపుతోనే బరువు అంచనా ..?

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం డివిజన్‌లో గల ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుక క్వారీల నిర్వహణ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మార్గంలో జీరో దందా కొనసాగుతుందని గత కొంతకాలంగా వార్త పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు స్పందించిన భద్రాద్రికొత్తగూడెం జిల్లా మైనింగ్ అధికారులు గత శనివారం దుమ్ముగూడెం మండలం రేగుబల్లి, ఇసుక క్వారీని పరిశీలించినట్లు సమాచారం. అయినా గిరిజన సొసైటీ సభ్యులతో నిర్వహించాల్సిన క్వారీలో గుత్తేదారుడు అవతారమెత్తిన గిరిజనేతరుడు ఆగడాలకు హద్దు .. అదుపు లేకుండా పోతుంది.

అధికారులు సూచనలకు సైతం తుంగలో తొక్కి అడ్డదారిలో జీరో దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఆ క్వారీలో జరుగుతున్న అక్రమాలపై వార్త పత్రికల్లో వచ్చిన ఆరోపణలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన మైనింగ్ అధికారులు తనిఖీలను గోప్యంగా ఉంచడం అనేక

## బీఆర్ఎస్ బహిరంగ సభకు భారీ బందోబస్తు





**ఖమ్మం క్రైం ప్రభాతవార్త :** ఈ నెల 18న నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. 4198 మంది పోలీసు భద్రతా బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు.అడిషనల్ డిజీ విజయ్‌కుమార్, ఐజీపీ షానవాజ్ ఖాసీం, ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వరంగల్ పోలీస్‌కమిషనర్

2లో...

## రక్తం పిండుతున్న మెడికల్ మాఫియా

- -ఏరియా ఆసుపత్రి వైద్యులకు హెచ్చరికలు
- -పద్ధతి మారకుంటే ప్రజాకోర్టులో శిక్ష తప్పదంటున్న మావోయిస్టు ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** మూడు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఇప్పుడు మెడికల్ మాఫియాకు కాసులు కురిపిస్తుందని, పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని సంపాదనే ధ్యేయంగా ఆసుపత్రులు పనిచేస్తున్నాయని, ప్రజలు ఆరోగ్యాన్ని బూచీగా చూపి వారిని భయభ్రాంతులకు గురిచేసి రోగుల రక్తం పిండుకుంటున్నారని సోమవారం భారత



కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం-అల్లూరిసీతారామరాజు డివిజక్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట విడుదలైన లేఖలో పేర్కొని ఉంది. ఛత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్ర ప్రాంత గిరిజనులు, గిరిజనే తరులతో పాటు స్థానిక తెలంగాణ ప్రాంత ప్రజలను వైద్యం పేరుతో రోజులతరబడి ఆసుపత్రుల్లో ఉంచి అవసరం లేకున్నా రకరకాల పరీక్షలు

2లో...



## వంద ఎకరాల్లో.. 5లక్షల మందితో

(మొదటి పేజీ తరువాయి..)

దేశ రాజకీయాలను ప్రభావితం చేయనున్న ఈ సభకు కేసీఆర్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం అఖిలేష్, సీపీఐ జాతీయ కార్యదర్శి డి రాజా, సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు హాజరుకానున్నట్లు తెలిపారు.

ఈ సభకు ఖమ్మం జిల్లాతో పాటు, వంద కిలోమీటర్ల పరిధిలో ఉన్న డోర్నకల్, మహబూబాబాద్, పాలకుర్తి, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల నుంచి కూడా ప్రజలు తరలిరానున్నారని హరీశ్‌రావు వివరించారు. జన సమీకరణ కోసం నియోజకవర్గాల ఇన్‌చార్జిలను నియమించినట్లు తెలిపారు.18న జరుగనున్న భారీ బహిరంగ సభకు వంద ఎకరాల స్థలంలో ఏర్పాటు చేస్తున్నామని, 448 ఎకరాల్లో 20 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశామన్నారు. వెయ్యి మంది వాలంటీర్లు సభలో అందుబాటులో ఉంటారని తెలిపారు. సభకు ఐదు లక్షల మంది పైగా ప్రజలు హాజరుకానున్నారని, ఒక్క ఖమ్మం జిల్లా నుంచే 3లక్షలకు పైగా వస్తారని అంచనా వేస్తున్నామని సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల నుంచి పాలకుర్తి నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలిరానున్నారని అన్నారు. సభకు వచ్చేందుకు ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని కానీ వాహనాలు దొకరడం లేదని అన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వాహనాలు తెప్పిస్తున్నామని తెలిపారు.

ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు 17న రాత్రికే హైదరాబాద్ చేరుకుంటారని, 18న ఉదయం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో ముగ్గురు ముఖ్యమంత్రులు, జాతీయ నేతలు చర్చలు జరుపుతారన్నారు. అనంతరం యాదాద్రి దర్శనం చేసుకుని రెండు హెలికాప్టర్లలో ఖమ్మం చేరుకుంటారని తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రారంభం తర్వాత ఖమ్మం కలెక్టరేట్‌లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభిస్తారన్నారు. సభ మధ్యాహ్నం 2గంటల నుంచి ఐదు గంటల వరకు జరుగుతుందన్నారు. కళాకారులకు ప్రత్యేక వేదిక ఉంటుందని, రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

తొలుత సన్నాహక సమావేశంలో మాట్లాడిన ఆయన బీజేపీ టార్గెట్‌గా కీలక వ్యాఖ్యలు చేశారు. పోరాటాల పురిటిగడ్డ ఖమ్మం గడ్డపై మతతత్వ బీజాలు మొలవబోవని అన్నారు. ఎవ్వరైనా తెలియక బీజేపీలో చేరితే తాము తీసుకున్న గోతిలో తామే పడ్డట్లు అవుతుందని అన్నారు.

కేంద్రంలో బీజేపీ, విచ్ఛిన్నకర, ఏర్పాటువాద ధోరణులతో ప్రజలు విసిగిపోయిన వేళ ఖమ్మం వేదికగా జరుగుతున్న బహిరంగ సభ యావత్ జాతికి దిశా నిర్ధేశం చేస్తుందని హరీశ్‌రావు విశ్వాసం వ్యక్తం చేశారు. వివిధ రాష్ట్రాలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నాయని, ప్రజలు తెలంగాణ లాగానే తమ రాష్ట్రాల్లో కూడా రైతు బంధు అమలు చేయాలని, కోతలు లేని కరెంట్ ఇవ్వాలని కోరుతున్న విషయాన్ని గుర్తు చేశారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ కావాలని అంటున్నారని తెలిపారు. పక్కన ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని గ్రామాల ప్రజలు తమను తెలంగాణ రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తున్నారని ఇది మన రాష్ట్ర ప్రజా రంజక పాలనకు నిదర్శనమని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్‌రెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రాములు నాయక్, ఎమ్మెల్సీలు పల్లా రాజేశ్వరరెడ్డి, తాతా మధు, పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆగని అడ్డదారి

(మొదటి పేజీ తరువాయి..)

అనుమానాలకు తావిస్తుంది. దీనిపై పత్రికా విలేకర్లు మైనింగ్ అధికారులు వివరణ కోరదామని పలు దఫాలు చరవాణి ద్వారా ప్రయత్నించినా స్పందించకపోవడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. పండుగ రోజులు వరుసగా సెలవు దినాలు కావడంతో ఇసుక మాఫియా మరింత బరితెగించి యద్ధేశ్చగా రాత్రుళ్ళు, పగళ్ళు ఎటువంటి వేబిల్లులు లేకుండా జీరోలో ఇసుక రవాణా చేస్తున్నట్లు సమాచారం. జిల్లా కలెక్టర్ ఇసుక అక్రమ రవాణాపై దృష్టి కేంద్రీకరించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ ఇసుక రవాణాకు పూనుకుంటున్న గుత్తేదారుడు, ఇతడికి సహకరిస్తున్న మైనింగ్, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

### రేగుబల్లి టూ భద్రాచలం జీరో దందా

గత సంవత్సర కాలంగా భద్రాచలంలో భవన నిర్మాణాల సముదాయం విపరీతంగా పెరిగింది. మహానగరాలకు మించి కార్పొరేట్ స్థాయిలో మూడు నుండి నాలుగైదు అంతస్తుల భవన నిర్మాణాలు వందల సంఖ్యలో నిర్మిస్తున్నారు. ఇట్టి నిర్మాణాలకు అవసరమైన ముడి పదార్ధాలు, అతిముఖ్యమైన ఇసుక సరఫరాపై కన్నేసిన గుత్తేదారు అధికారులను ప్రలోభాలకు లోబర్చుకుని తాను తప్పా ఇంకెవ్వరూ భద్రాచలంలో ఇసుక సరఫరా చేయకుండా శాసిస్తున్నాడు. ప్రతి రోజూ తన ఆదీనంగా నిర్వహిస్తున్న ఇసుక క్వారీ నుండి రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల మధ్యలో 10 నుండి 15 లారీల ఇసుకను ఒక్కొక్క లారీకి 10 నుండి 15 వేల రూపాయలు తీసుకుని తరలిస్తున్నాడు. ఇది మొత్తం జీరో దందాలో నేరుగా గోదావరి నుండి భారీ యంత్రాలతో లారీలోకి ఇసుకను నింపి గృహ నిర్మాణ ప్రదేశాలకు తరలిస్తున్నాడు. ఈ విధంగా ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ జీరో దందాకు పాల్పడుతూ నెలకు సుమారు రూ.50లక్షలకు పైబడి అక్రమ సంపాదనకు పాల్పడుతున్నట్లు ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇంతబహిరంగంగా కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడుతున్న ఇసుక దందాపై అధికారులు దృష్టి కేంద్రీకరించకపోవడం, వారికి సంబంధం లేనట్లు ప్రవర్తించడం వెనుక అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి.

### -చోద్యం చూస్తున్న రెవెన్యూ, పోలీసు, రవాణా శాఖ

సామాన్యుడు ఇల్లు కట్టుకోవడానికి సమీపంలో ఉన్న వాగు నుండి కానీ, గోదావరి నుండి కానీ, ఒక ఎడ్ల బండీ ద్వారా, ఒక ట్రాక్టర్ ద్వారా కానీ, ఇసుక తరలిస్తే హడావుడి చేసి కేసులు నమోదు చేసి పోలీసు, రెవెన్యూ శాఖలు ఇంత భారీ స్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నా .. అటు వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇసుక ర్యాంపు వద్ద మైనింగ్ శాఖ వేబిల్లు ప్రకారం లోడ్ కావాల్సిన లారీలో అనుమతులకు మించి భారీ స్థాయిలో అధిక బరువు వేస్తున్న, అట్టి లారీని వేబ్రిడ్జ్ కాటా ద్వారా బరువును అంచనా వేసి కంప్యూటరేజ్డ్ బిల్లు ఇవ్వాల్సి ఉండగా అటువంటి వేబిడ్జి ఖాటాలు దుమ్ముగూడెం నుండి భద్రాచలం చేరే వరకు మార్గమధ్యలో ఎక్కడా లేకపోయినా మైనింగ్ అధికారులు ఏ విధంగా అనుమతి ఇస్తున్నారో వారి విజ్ఞతకే తెలియాలని, దీని వెనుక అధికారుల హస్తం ఏ పాటితో అంచనా వేయవచ్చునని ప్రజాసంఘాలు, ఆదివాసీ సంక్షేమ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ అక్రమ ఇసుక రవాణాపై దృష్టి కేంద్రీకరించాలని లేని పక్షంలో నేరుగా ఇట్టి అక్రమ రవాణాను అడ్డుకుంటామని గిరిజన సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

### -వేబిల్లుకు మించి బకెట్ కొట్టు ... వెయ్యి పట్టు .. ?

రాత్రిపూట జరిగే చీకిటి దందా యద్ధేశ్చగా నిర్వహించడానికి సహకరిస్తున్న మైనింగ్ అధికారులు అది చాలదన్నట్లుగా పగటి పూట జరిగే అనుమతి పత్రాలతో నిర్వహించు ఇసుక రవాణాలో కూడా అంతులేని అవినీతికి మైనింగ్, రవాణా శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. లారీ యజమాని ఇసుక కొరకు చలానా చెల్లించి నేరుగా ఇసుక క్వారీ వద్దకు చేరుకుని మైనింగ్ అధికారులతో అనుమతి పత్రాన్ని (వేబిల్లు)ను పొందిన తరువాత లోడింగ్ చేస్తారు. ఇక్కడ 10 చక్రాల వాహనానికి 20 టన్నుల వరకు ఇసుకను నింపుటకు అనుమతి ఉండగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మైనింగ్ అధికారులు వేబ్రిడ్జ్ కాటాతో పనిలేకుండా ఉజ్జాయింపుగా అంచనా వేసి లారీలకు ఇసుక లోడ్ చేస్తున్నారంటే కంటిచూపుతోనే వారు బరువును లెక్కిస్తున్నారంటే వీళ్ల పనితీరు అర్ధం చేసుకోవచ్చునని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నారు. గుత్తేదారుడు లారీకి యంత్రం ద్వారా లోడింగ్ చేస్తున్న సమయంలో అనుమతి ఉన్న బరువుకు మించి యంత్రం యొక్క ఒక్కొక్క బక్కెట్‌కు రూ.1000 చొప్పున .. ఐదు నుండి పది బక్కెట్లు అధికంగా ఇసుకతో సరఫరా చేస్తున్నారు. వీరి ద్వారా గుత్తేదారుడు నేరుగా ఒక లారీకు నేరుగా రూ.5 నుండి రూ.10వేలు అక్రమమార్గంలో సంపాదిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తతంగం అంతా స్థానికంగా విధులు నిర్వహిస్తున్న మైనింగ్ శాఖ సిబ్బంది కన్నుసన్నల్లోనే జరుగుతుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. క్వారీ నుండి నేరుగా అధిక బరువుతో బయలు దేరిన లారీలను తనిఖీ చేసి కేసులు నమోదు చేయాల్సిన రవాణా శాఖ అధికారులు ఒక లారీకి రూ.1000 నుండి రూ.2వేలు ముడుపులు తీసుకుని యద్ధేశ్చగా పంపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ఇది నా అడ్డా..

(మొదటి పేజీ తరువాయి..)

అన్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక తనపై కొంతమంది కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖమ్మంలో కొద్ది మంది పనికి మాలిన బ్యాచ్ ఉందన్నారు. వాళ్లకు అబద్ధాలు చెప్పడం తప్ప ఏమీ తెలియదన్నారు. బీజేపీ వాళ్లకు ఒక అబద్దాల గ్రూప్ ఉందని, అజయ్ కూకట్‌పల్లికి వెళ్తున్నారని అని కొత్త ప్రచారం మొదలు పెట్టారన్నారు. ఇందంతా తప్పుడు ప్రచారమని తెలిపారు. తన సైన్యంను చూసి ప్రత్యర్థులు భయపడుతున్నారని తెలిపారు. ఖమ్మం గడ్డ అజయ్ అడ్డా అని ఇక్కడ జరిగిన అభివృద్ధిని ఓర్వలేకే కొన్ని శక్తులు ఇటువంటి అసత్యపు వార్తలు ప్రచారం చేస్తున్నాయని అన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి..)



ఏవీ. రంగనాథ్, డీఐజీ కె.రమేష్ నాయుడు, డీఐజీ ఎల్ఎస్ చౌహన్,ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణుయస్‌వారియర్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ వీనిత్, మహబూబాబాద్ ఎస్పీ శరత్ చంద్రతో పాటు 10 మంది అడిషనల్ ఎస్పీలు,39 మంది ఏసీపీలు, 139 మంది సీఐ/ఆర్ఐలు, 409 మంది ఎస్ఐ/ ఆర్ఎస్ఐ,530 మంది ఏఎస్ఐలు/హెడ్‌లు, 1772 మంది కానిస్టేబుల్‌లు, 169 మంది మహిళా కానిస్టేబుళ్లు, 1005 మంది హోంగార్డులు, 120 మంది స్పెషల్‌పార్టీలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

## రక్తం పిండుతున్న మెడికల్ మాఫియా

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తూ ల్యాబులు, ఆసుపత్రులు వైద్యులు ప్రజలను డబ్బుల కోసం హింసిస్తున్నారని, ప్రజల నమ్మకానికి తూట్లు పొడుస్తూ కొందరూ వైద్యులు ం ా క ్ ు న ్ ు డ ి ల ా తయ్యారయ్యారని, పెద్దోళ్ళు, పేదోళ్ళనే తేడా లేకుండా రక్తం జలగల్లా పీల్చుతున్నారని, ఆరోగ్య సమస్యలను అలుసుగా చేసుకుని మనిసిలో రకరకాల పరీక్షల పేరుతో మొదలు ప్రభుత్వ ఆసుపత్రి వరకు కాసుల కక్కుర్తి మరిగిన వైద్యులు జనాలను పీడించుకుతింటున్నారని, ముఖ్యంగా భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే వైద్యులు సైతం తమ సొంత క్లీనిక్‌కు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూ ప్రభుత్వ పనివేళలను విస్మరిస్తున్నారని, సమయానికి రోగికి అందించాల్సిన వైద్యాన్ని నిర్లక్ష్యం చేయడమే కాకుండా, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల్లో లేనిపోని అబద్ధపు అపోహాలతో భయాన్ని పెంచి తమ సొంత క్లీనిక్స్‌కు తరలించుకుంటున్నారని, ప్రధానంగా మెడికల్ మాఫియాగా మారిన వైద్యవృత్తి ఫార్మ కంపెనీలతో జతకడుతూ తక్కువ ధరకు అమ్మాల్సిన మందులను బ్రాండుల పేర్లతో ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని, ఇక్కడి వైద్యులు మనుషులకు కరెనీ నోట్లు ముద్ర వేసే మంత్రాల్లా భావిస్తూ నోటికి వచ్చిన టెస్టుల పేర్లు చెప్తూ .. చేతికి వచ్చిన ఖరీదైన మందుల పేర్లు రాస్తూ పేద ప్రజలను రాంబంధుల్లా ఈపుకుంటున్నారని ఆరోపించారు.



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

### -భద్రాచలం మెడికల్ మాఫియాకు హెచ్చరిక

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే వైద్యులు వారి సమయాన్ని పూర్తిగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కేటాయించకుండా ఇలానే ప్రవర్తిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని గిరిజన ప్రాంతమైన భద్రాచలం ప్రాంతంలో సంపాదనే ధ్యేయంగా ప్రైవేటు ఆసుపత్రులను ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో నివసించే గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కోట్లకు పడగెత్తిన వైద్యులు, ల్యాబ్, మెడికల్ షాప్‌ల యజమానులు తమ పద్ధతినికి మార్చుకోకపోతే ప్రజాకోర్టులో శిక్ష తప్పదని ఆ లేఖ ద్వారా హెచ్చరించారు.

# 18న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి: మదన్‌లాల్



వైరా, ప్రభాతవార్త:
ఈ నెల18న ఖమ్మంలో వెంకటాపురం సమీపంలోని నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం అనంతరం జరిగే భారతీయ రాష్ట్ర సమితి బహిరంగ సభను విజయవంతం చేయాలని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు. సోమవారం వైరాలో వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆయన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితిఈతతి ఆవిర్భావం తర్వాత తొలిసారిగా పెద్ద ఎత్తున 5లక్షల మందితో ఖమ్మం వెంకటాయపాలెం సమీపంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వరనయంలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు ఢిల్లీ, కేరళ, పంజాబ్ ముఖ్యమంత్రులతో పాటు మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ వామపక్ష పార్టీల అగ్ర నాయకులు, పలు రాష్ట్రాల రైతు నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ దేశ రాజకీయాల్లో ఓ పెను మార్పును తీసుకురాబోతుందని కెసిఆర్ సంక్షేమ పథకాలు ప్రతి రాష్ట్రంలోను అమలు కావాలని ప్రజలు కోరుకుంటున్న సమయంలో ప్రజల ఆశయాలకు అనుగుణంగా దేశ భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో దేశ రాజకీయాల్లో ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో కీలక మార్పులు చోటు చేసుకుంటాయని, బిఆర్ఎస్ పార్టీ దేశ భవిష్యత్తు ధ్యేయంగా ముందుకు పోతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండకొడిమ సర్పంచ్ దొంతెబోయిన శ్రీనివాసరావు, వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మేదరమెట్ల శ్రీనివాసరావు, కొత్తా వెంకటేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, చల్లా నర్సింహారావు, కిలారు కిరణ్, జాడల మల్లేష్, కొల్లి నాగేశ్వరరావు, బెజవాడ నాగేశ్వరరావు, గుజ్జర్లపూడి దేవరాజు, కోసూరి రమక్రిష్ణా, వల్లెపు రాము, నల్లగొండ నాని, పాశం శ్యామ్‌గౌస్, రామిరెడ్డి, పర్సు రామయ్య, జాడ నర్సింహారావు, సుర్ణకంటి సిరియల, రంజాన్, ముదిగొండ పుల్లయ్య, మెండెం క్రిష్ణంరాజు, ఓంకార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో బిఆర్ఎస్ భారీ ర్యాలీ



వైరా, జనవరి16,ప్రభాతవార్త:
వైరా పట్టణంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి మొదలై శాంతినగర్ వరకు, శాంతినగర్ నుంచి మధిర రిండు రోడ్డు మీదుగా రెసిడెన్షియల్ స్కూల్, అక్కడి నుంచి మధిర రిండు రోడ్డుకు చేరుకొని చేరిన ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని దేశం నలుమూలల విస్తరించాలంటే కెసిఆర్ నాయకత్వంలో భారత రాష్ట్ర సమితి దేశమంతా విస్తరించి అభివృద్ధి చెందాలంటే 18వ తేదీన జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు బానోతు చంద్రావతి, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్,మార్కెట్ చైర్మన్ బిడికె.రతననం, ఎంపిపి వేల్పుల పావని, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు దార్ణ రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, జిల్లా దిశా కమిటీ సభ్యులు, నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, జిల్లా నాయకులు మచ్చా బుజ్జి, మిషన్ భగీరథ అధ్యక్షులు మద్దెల రవి, చాపల సొసైటీ చైఉర్మన్ ఏదునూరు శ్రీను, ఫణితి సైదులు, మరికంటి శివ, కర్నాటి హనుమంతరావు, కొల్లి రమేష్, కన్నెగంటి హుస్సేన్, కౌన్సిలర్‌లు లక్ష్మీబాయి, యువజన నాయకులు చల్లా సతీష్, తాటిపల్లి సుధీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం విజయవంతం

## 91 నెలలుగా వైద్యశిబిరం నిర్వహణ



వైరా, జనవరి16,ప్రభాతవార్త:
వైరా బోడేపూడి కళానిలయం ఆధ్వర్యంలో ప్రతి నెల మూడో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనం నందు నిర్వహించే వైద్యశిబిరాన్ని 91వ నెల విజయవంతంగా నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి, డాక్టర్ జట్ల రంగారావు, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు బృందం ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించారు. స్మార్ట్ మాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ వైద్య బృందం ఉచిత కంటి పరీక్షలను నిర్వహించారు.బ ఓడేపూడి వైద్య శిబిరం ద్వారా 91 నెలల క్రితం నుండి షుగర్, బిపి, కొలెస్ట్రాల్, గ్యాస్, అల్సర్ తదితర వ్యాధులకు నెల రోజులకు సరిపడా మందులను రూ.100లకు అందిస్తున్నారు. సుమారు 750 మంది రోగులు బోడేపూడి వైద్యశిబిరం ద్వారా ప్రతి నెలా వైద్య సేవలను పొందుతున్నారు. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ ప్రతి రోజు వ్యాయామం చేయడం,పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజానినన నిర్మించవచ్చునని, శీతాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షుగర్, బిపి మందులు దీర్ఘకాలంగా వాడే వారు గుండె, కిడ్నీ, న్యూరో సంబంధించిన పరీక్షలు తరుచూ చేయించుకోవాలని, చలి తీవ్రత ఎక్కుడా ఉన్నప్పుడు గుండె, శ్వాసకోశ అనారోగ్య లక్షణాలు ఉన్నవారు తగినంత జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యశిబిరం బాధ్యులు బొంతు రాంబాబు, సుంకర సుధధాకర్, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, మాదినేని రజిని, మల్లెంపాటి ప్రసాదరావు, అనుమోలు రామారావు, కంభంపాటి సత్యనారాయణ, శీలం నారాయణరెడ్డి, యనమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో లోహిత పుట్టినరోజు వేడుకలు



వైరా, జనవరి16,ప్రభాతవార్త:
వైరా గ్రేట్ విజన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల కుమార్తె డాక్టర్ కాపా లోహిత పుట్టినరోజు సందర్భంగా గొల్లపూడికి చెందిన కావూరి పార్వతికి కుట్టుమిషన్ వితరణ, వైరాకి చెందిన చిరు వ్యాపారి కొట్టే లలితకి నాలుగు చక్రాల తోపుడు బండిని అందించారు. లయన్ కంటి హాస్పిటల్ నందు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిజి డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా చేపట్టిన తోపుడు బండ్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కాపా లోహిత పుట్టినరోజు సందర్భంగా చిరు వ్యాపారికి నాలుగు చక్రాల తోపుడు బండి అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, డిసి నంబూరి మధు, జెడ్‌సి లగడపాటి ప్రభాకర్‌రావు, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, వుంద్రు వరలక్ష్మి, ఉయ్యూరి రామకృష్ణ, భూమాత కృష్ణమూర్తి, వజినేపల్లి చక్రవర్తి, చింతోజు నాగేశ్వరరావు, కె.గోపి పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## జూదాలపై పంజా విప్పిన యసై శ్రావణ్‌కుమార్

దమ్మపేట రూరల్ ,జనవరి 16 ప్రభాతవార్త :
మండల పరిదిలోని పలు గ్రామ పంచాయితీల పరిదిలో అక్రమంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరాలపైన, కోడిపందేలా స్థావరాలపైన స్థానిక యసై .కె.శ్రావణ్‌కుమార్ తన పోలీస్ పంజా విసురుతున్నారు. వరుస దాడులతో జూదగాళ్ళకు నిద్రపట్టకుండా చేస్తున్నారని జూదరులు చర్చించుకుంటున్నారు. ఇటీవల మండల కేంద్రంలో చేసిన వరుస దాడులకు పేకాట రాయుళ్ళు బిషానాలు మూసుకొని సక్రాంతి పండుగకు ఆంధ్రా వైపు పయనం సాగించారు.కోడి పందాలకు అనుమతులు లేకపోవడంతో అడపాదడపా గుట్టుచప్పుడు కాకుండా గ్రామాలకు శివారులలో వేస్తున్న కోడిపందాలను యసై తన అనుచర సిబ్బంది సహకారంతో మెరుపుదాడులు చేస్తూ పోలీస్ పంజాలు విసురుతుండటంతో పందెంరాయుళ్ళు పలాయనం చిత్తగిస్తున్నారు. గతంలో రెండు మూడు సంవత్సరాల క్రిందట ఈ ప్రాంతాలలో మామిడితోటలలో , గ్రామాల పొలిమేరలలో బాహాటంగా కోడి పందాలు నిర్వహించేవారు. పోలీస్ పహారాతో పందెంరాయుళ్ళు ఈ సంవత్సరం ముసుగు పందాలు అడుకుందామనుకున్న క్రమంలో పోలీస్ దాడులు తీవ్ర అసంతృప్తి కలగజేసినట్లు జూదరులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సామాన్య, మధ్యతరగతి ప్రజల కుటుంబాలకు మహిళతో కలిసి కుటుంబ సభ్యులందరూ కలిసి సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో చేసుకునేలా పోలీస్ చేశారని మహిళా సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## వాకిట్లో ముగ్గులు వేసిన ఎమ్మెల్యే



టేకులపల్లి, ప్రభాతవార్త:
ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ టేకులపల్లిలోని తన స్వగృహంలో సంక్రాంతి పర్వదినం సదర్భంగా కనుమ రోజు స్వయంగా ఎంతో అందంగా రంగు రంగుల ముగ్గులు వేశారు. సోమవారం టేకులపల్లిలోని దాసుతండాలోని స్వగృహం నందు పండుగను వైభవంగా జరుపుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతలను బహుమతులు ప్రదానం



టేకులపల్లి,ప్రభాతవార్త:
హరిప్రియ కప్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ సంక్రాంతి పర్వదినాన్ని పురష్కరించుకోని పండుగ రోజు ఫైనల్‌కు వెంకట్యాతండా వర్సెస్ కోయగూడెం క్రికెట్ మ్యాచ్‌లు తలబడి ఫైనల్‌గా విజయం సాధించడంతో అధివారం సాయంత్రం బహుమతుల ప్రధానికి ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ విజేతలకు బహుమతులను చేతుల మీదుగా పంపిణి చేశారు. . యువత క్రిడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై భూక్య శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బానోత్ రామానాయక్, బానోత్ కిషన్, లక్కినేని శ్యాం, వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటిసి భూక్య బాలకృష్ణ, బోడ రమేష్‌నాయక్, బొడ్డుపల్లి బ్రహ్మాచారి, నోముల భానుచందర్, క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు జాటోత్ నరేష్‌నాయక్, ప్రవీణ్, సందీప్, వినోద్, హేమంత్, అనిల్, రాజేష్, కళ్యాణ్, గణేష్, శశి ,యువకుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామాలలో రెండు రోజుల ముందు సమాచారం ఇవ్వాలి

టేకులపల్లి,ప్రభాతవార్త:
ప్రభుత్వం ఈనెల 18న ప్రారంబిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంను రెండు రోజుల ముందుగానే సమాచారం ఇవ్వాలని స్పెషల్ ఆఫిసర్ వేల్పుల విజేత సులానగర్ వైద్యాధికారికి సూచించారు. సోమవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సందర్శించి వైద్యాధికారితో మాట్లాడారు.కార్యక్రమంలో స్తానిక వైధ్యాధికారి దినేష్, కంటి వెలుగు వైద్యాధికారులు శ్రావణి, పావని, సనత్‌కుమార్, ఫాతిమా, ముత్యాలంపాడు కార్యదర్శి శ్వేత, సూపర్‌వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, వీసం శకుంతల, ఫార్మసిస్ట్ మంగీలాల్, దివ్య, సతీష్, సునిత తదితరులు పాల్గొన్నారు.




## పర్ణశాలను దర్శించుకున్న మెడికల్ సైన్స్ ప్రొఫెసర్‌లు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రొఫెసర్ దీపాకర్ బృందం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన ప్రొఫెసర్‌ల బృందానికి దేవస్థానం అర్చకులు దేవాలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని, సీతమ్మ వారి నారచీరల ప్రదేశాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని అర్చకులు ప్రొఫెసర్‌ల బృందానికి వివరించారు. ప్రొఫెసర్‌లు డిపాసిస్, బి.సాయి, దుర్గేశ్‌ప్రసాద్‌సాహో, విశేకర్‌సాహో, షశంక్‌శేఖర్‌పండా, భద్రాచలం ఐటిడిఏ ఏటిడివో పూనెం నర్సింహారావు, ఈవో సీసీ గణేష్, విఆర్‌వో లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎస్‌పీ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు

**-విజేతలకు బహుమతుల ప్రధానం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆదివాసీ సంక్షేమ పరిషత్, అచ్యుతాపురం గ్రామ ఆదివాసీ యువత, ఆదివాసీ మహిళా సంఘం, ఆదివాసీ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి సోయం నవీన్‌కుమార్ మెమోరియల్ వాలీబాల్ పోటీలు గత రెండు రోజులుగా నిర్వహించారు. విజేతలకు బహుమతుల ప్రధానాన్ని చేశారు. ఈ సందర్భంగా ఏవీఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు మాట్లాడుతూ .. వాలీబాల్ పోటీలలో ప్రథమ బహుమతి రూ.15,116లను అచ్యుతాపురం గ్రామ ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్ అందించారని, ద్వితీయ బహుమతి రూ.7,116లను సివిల్ ఇంజనీర్ కొర్సా వెంకటేశ్వర్లు, తృతీయ బహుమతి రూ.3,116లను ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ అందించి సహకరించారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రథమ బహుమతి చర్ల మండలానికి చెందిన మామిడిగూడెం జట్టు కైవసం చేసుకోగా, రెండవ బహుమతి దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం జట్టు కైవసం చేసుకుంది. విజేతలకు స్థానిక సర్పంచ్ కృష్ణవేణి, ఉపసర్పంచ్ నాగమణి, పలువురు ఆదివాసీ నాయకుల చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రిఫరీలు పూర్ణచందర్‌రావు, బాలకృష్ణ, వ్యాఖ్యత శేషగిరిరావు, పలువురు గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ చిత్రపటాలు ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

చర్ల, ప్రభాతవార్త :

చాకలి ఐలమ్మఫోటోలను ధ్వంసం చేసిన చేసిన దుండగులను వెంటనే పట్టుకుని శిక్షించలని చర్ల మండల రజక సంఘం నాయకులు సంతపురి సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో కలపాలని, రజకబంధు ప్రకటించాలని కులవృత్తులు చేసుకుంటున్న రజకులకు ఉచిత కరెంటు ఇచ్చి తెలంగాణ ప్రభుత్వం చేతులు దులుపుకుందని, తక్షణమే రజకులకు ఇస్త్రీ పెట్టెలు, వాషింగ్ మిషన్‌లు, తోపుడు బండ్లు మంజూరు చేయాలని, రజక వృత్తులు చేసుకుంటున్న రజకులకు ఆయా గ్రామాలలో దోభిఘాట్ నిర్మాణానికి ప్రభుత్వం స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రజకులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. రజక సంఘం నాయకులు రేగళ్ల సుధాకర్, వేములవాడ కృష్ణార్జునరావు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన రావులపల్లి

భద్రాచలం ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగ సందర్భంగా పట్టణంలోని స్థానిక భూపతిరావు కాలనీలో సిపిఐ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు భూపతిరావు, కాలనీ నిర్మాత భీమపాక భూపతిరావు మెమోరియల్ భూపతిరావు యువసేన ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల బహుమతుల ప్రధానోత్స వానికి ముఖ్యఅతిధిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ కన్వీనర్ రావులపల్లి రాంప్రసాద్ హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళ లోకమంతా ఐక్యంగా పోరాటం చేయాలి. ఇలాంటి ముగ్గుల పోటీలు క్రీడలు మానసిక ఉత్సాహాన్ని నింపుతాయని మహిళలు అన్ని రంగాల్లో మందుకు రాణించాలని అందుకు దేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపతిరావు కుమారుడు భీమపాక విద్యాసాగర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్‌కుమార్, తెలంగాణ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి మువ్వా రామలక్ష్మి, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు బల్లా సాయికుమార్, మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాథ్, మీసాల భాస్కర్‌రావు, వందా సత్యానందే, దారపునేని రమేష్, హిమం కాసిం, కాలనీ వాసులు భీమపాక ఆదినారాయణ, సుదిపాక కిశోర్, వెంకట్, నరసింహారావు, సాగర్, శ్రీను, బాలాజీ, సోమమ్మ, చామంతి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పర్ణశాలలో సంక్రాంతి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మూలవరులకు పంచామృతాలతో అభిషేకం, ఉత్సవ స్థాపనం, విశేష అలంకరణ, సాయంత్రం రథసేవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. రథసేవ కార్యక్రమంలో భాగంగా విశ్వక్సే నపూజ, పుణ్యాహవచనం, అష్టదిగ్భావకుల పూజ, రథబలి, తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి తిరువీధి సేవా కార్యక్రమం నిర్వహించారు. తిరువీధి సేవ నుండి తిరిగివచ్చిన తరువాత ఆలయ ప్రధాన ద్వారం ముందు లక్ష్మీ అమ్మవారు వాదోపవాదులుగా ప్రళయ కళహోత్స వ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో వేదపండితులు నిర్వహించారు. అనంతరం ఆరగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శేఖర్, ఇంచార్జ్ చంటి, ఆలయ సిబ్బంది, అర్చకులు, పాల్గొన్నారు.

## మాయవతి జన్మదిన వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయవతి పుట్టిన రోజు వేడుకలను ఆదివారం నిర్వహించారు. మండల పరిధిలోని శ్రీనగర్ కాలనీ గ్రామంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కో.కన్వీనర్ కంచర్ల సింహాద్రి మాట్లాడుతూ .. భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి ఎంతో మంది బడుగు, బలహీన వర్గాలకు మేలు చేసిన ఘనత మాయవతికే చెందిందని అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ఆనాడు బహుజన సమాజ్ పార్టీకి చెందిన 37 మంది ఎంపీల చేత తెలంగాణ రాష్ట్రం కోసం తీర్మానం చేశారని ఆయన గుర్తుచేశారు. బహుజనులకు రాజ్యాధికరమే లక్ష్యంగా మాయవతి ఆశయ సాధన కోసం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ నిత్యం ప్రజల్లో ఉండి పనిచేస్తున్నారని సింహాద్రి అన్నారు. పలువురు గ్రామస్తులు, మహిళలు అన్నారు.

## సెమిఫైనల్లో పండు స్ట్రైకర్స్ కొత్తగూడెం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జరుగుతున్నటువంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఐదో రోజు జరిగిన మొదటి కోటర్ ఫైనల్ మ్యాచ్‌లో గియస్ బూర్గంపహాడ్ జట్టుపై విజయం సాధించి పండ్లు స్ట్రైకర్స్ కొత్తగూడెం సెమిఫైనల్‌కి ప్రవేశించింది. తర్వాత జరిగిన మ్యాచ్‌లో టాస్ ధోని ఎలెవన్ పాల్వంచ జట్టుపై జెమినీ ఎలెవన్ అశ్వాపురం జుట్టు విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో బ్లూక్యా భద్రాచలం జట్టుపై టిల్లు ఎలెవన్ కొత్తగూడెం జట్టు విజయం సాధించింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌లను సరోవ్వ రాష్ట్ర నాయకులు గొర్ల వీరబాబు, బార్‌ఎస్ పార్టీ నాయకులు వెన్న అశోక్‌కుమార్ అందజేశారు.



# ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయండి

**-కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చిన పోరాట కమిటీ నాయకులు**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులతో కలిసి కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌కి గోదావరి ముంపు బాధితుల పోరాట కమిటీ, నిరుపేద గృహకల్ప సాధన కమిటీ నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. 2022 జులై 17న ముఖ్యమంత్రి భద్రాచలం వచ్చి గోదావరి వరద ముంపుకు గురైన ప్రజలకు మెట్ట ప్రాంతంలో ఇండ్లు నిర్మించి ఇస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఇండ్లు లేని నిరుపేదలు ఇంటి కిరాయిలు భరించలేక నానా అవస్థలు పడుతున్న పేదలకు నివాస స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నెరవేర్చుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే ఫారెస్ట్ రెవెన్యూ భూముల మధ్య హద్దులు నిర్ణయిస్తామని, అనంతరం బాధితులను గుర్తించి గృహాలు నిర్మిస్తామని చెప్పారు. ఫారెస్ట్ వాళ్ళు పేదలపై దౌర్జన్యం చేయకుండా ఫారెస్ట్ వారిని కట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం, మణుగూరు సబ్ డివిజన్ కమిటీ నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, పోరాట కమిటీ అధ్యక్షుడు ఎట్టి లక్ష్మణ్, పోరాట కమిటీ సభ్యులు సున్నం భూలక్ష్మి, పొడిమి రాధ, కొమరం భద్రమ్మ, కురసం సుజాత, సువర్ణపాక అనంతలక్ష్మి, పర్సిక రమణ, కురసం సుజాత, చిడుం ప్రశాంత్, బండ్ల మునెమ్మ, గజ్జల అలివేలు, ముత్యాల సత్యనారాయణ, కొండపనేని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పండుగలు మన ఐక్యతకు చిహ్నం

బోనకల్, ప్రభాతవార్త

ఏన్కూరు మండలంలోని ఎర్రబోడుతండా గ్రామ పంచాయితీ పరిధిలో భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా నాయకులు ఆలోత్ వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి రంగోలి,ముగ్గుల పోటీలు ఆహ్లాదకరమైన వతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా నల్లమోతు రమేష్, రాష్ట్ర అటవీ భూ పరిరక్షణ సెల్ కన్వీనర్ భూక్యా శ్రీను, మహిళా మోర్చా లీగల్ సెల్ కో కన్వీనర్ కొలిపాక శ్రీదేవి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొప్పూరు నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా, జిల్లా నాయకులు నరకుల వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ....



ముగ్గుల పోటీలో పాల్గొన్న సోదరీ సోదరీమణులందరికి అభినందనలు తెలిపారు. పండుగలు మనలో ఐక్యతకు చిహ్నామని ప్రజలందరూ సంతోషంగా వర్ధిల్లాలని అభిలాషించారు. ముందుగా స్థానిక గిరిజన నేతలు బీపీ నాయక్‌కు ఘన స్వాగతం పలుకుతూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గిరిజన మహిళలు బహుకరించిన వస్త్రాలతో గిరిజన వేషధరాణతో



శ్రీదేవి కనిపించారు. సమావేశమైన ముఖ్య నాయకుల చేతుల మీదుగా ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి ప్రధానోత్స వం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భూక్యా జగ్గనాయక్, ఉప సర్పంచ్ భూక్యా శ్రీనునాయక్, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, గ్రామ పంచాయితీ సభ్యులు, బీజేపీ నాయకులు భూక్యా శ్రీను, భూక్యా రాంబాబు, భూక్యా రవి, సురేష్, హతిరామ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# క్రాప్‌లోన్ తీసుకుంటే రైతుబంధు కట్ చేశారు

### లబోదిబోమంటున్న బాధితురాలు

కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం పండితాపురం ఏపీజీవీబీ అధికారులు ప్రభుత్వ ఆదేశాలకు భిన్నంగా వ్యవహరించారు.క్రాప్‌లోన్ తీసుకుంటే రైతుబందును కట్ చేశారు....అందుకు సంబంధించిన వివరాలు బాధితురాలు,వారి కుటుంబీకుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని లాల్యాతండాకి చెందిన గిరిజన మహిళ రైతు బాదావత్ క్రాంతి రెండున్నర ఎకరాల సాగు నిమిత్తం క్రాప్ లోన్ రూ.28,000లు తీసుకున్నారు.ఏపీజీవీబీ బ్యాంక్ అధికారులు ఎటువంటి సమాచారం ఆమెకు ఇవ్వకుండా మీకు లోన్ రెన్యూవల్ అవుతుందని మాయ మాటలు చెప్పి వేలిముద్రలు సేకరించారని, వేలిముద్రలు సేకరించిన వెంటనే ఆమె ఎకౌంట్‌లో నుండి క్రాప్ లోన్ కింద



రూ.8వేలు కట్ అయ్యాయని, ద్వాక్రా లోను రూ.10వేలు కట్ అయినాయని వాపోయారు.రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా రైతుబంధు డబ్బులు కట్ చేయొద్దని చెప్పినప్పటికి బ్యాంకు అధికారులు కట్ చేశారని తెలిపారు.రైతుకు అసరాగా ప్రభుత్వం రైతు బంధు డబ్బులు వేయగానే బ్యాంక్ అధికారులు ఏలాంటి సమాచారం లేకుండా అకౌంట్‌లో డబ్బులు కట్ చేశారని, పంట పెట్టుబడికి డబ్బులు తీసుకుందామని బ్యాంకుకు వెళ్ళగా అమౌంట్ కట్ అయ్యాయని బ్యాంక్ అధికారులు చెప్పిన వెంటనే లబ్ధిదారుల ఆశ్చర్యానికి గురై లబోదిబోమంటున్నారు.ఇదే విషయాన్ని మంత్రి కేటీఆర్, హరీష్‌రావులకు ట్విట్టర్‌లో కూడా తెలిపారు.బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ సోమవారం డిమాండ్ చేశారు.లేని యెడల ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు.కాగా ఈ విషయమై సంబంధిత బ్యాంక్ మేనేజర్‌ను వివరణ కోరేందుకు ప్రభాతవార్త ప్రయత్నించగా ఆయన ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది.

# అన్నివర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ :హరిప్రియ

గార్ల, జనవరి16 ప్రభాతవార్త:

దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ అన్నారు. స్థానిక వర్తకసంఘ భవన్‌లో ఏర్పాటు చేసిన మండల స్థాయి విస్తృత సమావేశంలో ఆమే పాల్గొని మండలంలోని ఇన్‌చార్జిలకు దిశానిర్దేశాలను చేసి, ఈనెల 18న ఖమ్మం పట్టణంలో బిఆర్ఎస్ భారిబహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టిలోకి చేరనున్న మండల పరిధి పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టికి చెందిన పలుకుటుంబాలకు ఆమే గులాబికండువాలు కప్పి పార్టిలోకి



అహ్వానించారు. పల్లెవెలుగు, ఇంటింటి పాదయాత్రలో మండల ప్రజల సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కారధిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టి చేస్తున్న అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమపథకాలకు ఆకర్షితులై ఎన్నోకుటుంబాలు పార్టిలోకి చేరుతున్నారని, భవిష్యత్‌లో ఏకైక పార్టిగా నిలవనుందన్నారు. మండల పరిధి అన్ని గ్రామాలలో పార్టివిస్తరణ దిశగానే కాకుండా పార్టిగెలుపుదిశగా కార్యకర్తలు మరింత కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపిటిసిల ఫోరం అద్యక్షులు శీలంశెట్టి రమేష్, సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు భూక్య మోతీలాల్, మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపిటిసిల ఇన్‌చార్జిలు పల్లెబోయిన లింగయ్య, మందనపు భాస్కర్‌రావు, పులిచింతల వీరారెడ్డి, ధరావత్‌లచ్చు, గోదాల వెంకటరెడ్డి, బుడిగ మురళి, గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఆత్మకమిటి సభ్యులు, గ్రామశాఖ అద్యక్ష,కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సోషల్‌మిడియా ప్రతినిధి వల్లపుదాసు వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాసరావు, తదితరులున్నారు.

# రేపటి నుండి ప్రారంభం కానున్న కంటివెలుగు

గార్ల, జనవరి16 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవవిడత కంటివెలుగు కార్యక్రమం మండల పరిధిలో బుధవారం నుండి ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని మేజర్ సర్పంచ్ అజ్మీరబన్సిలాల్, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, ఎంపిడిఓ రవీందర్ అన్నారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా నిర్మించిన నూతన పాఠశాల భవనంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమ ఏర్పాట్లను ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్, హెల్త్‌సూపర్‌వైజర్లు ఇస్మాయిల్‌బేగ్, వైద్యసి బ్బందితో కలిసి వారు పరిశీలించారు. ఏర్పాట్లపై పలు సూచనలు చేసి, కంటివెలుగు కేంద్రంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కంటికి సంబందించిన సమస్యలతో బాధపడుతున్నా, చూపుమందగించినా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు



చేయించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిడిఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అవినాష్, హెల్త్‌సూపర్‌వైజర్లు ఇస్మాయిల్‌బేగ్, పంచాయితీ కార్యదర్శులు కుమార్, ఏఎన్‌ఎంలు, ఆశాలు, తదితరులున్నారు.




### మానసిక వికలాంగ బాలికలకు భోజన సదుపాయం



బోనకల్, జనవరి 16,, ప్రభాతవార్త :

ప్రశాంతి నిలయంలో మానసిక వికలాంగ బాలికలకు పండుగ సందర్భంగా గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన పెంట్యాల కోటయ్య సోమవారం భోజన సదుపాయం కల్పించారు. అందరికి మాంసాహార భోజనం అందజేశారు. కేవలం సంక్రాంతి పడుగను పురస్కరించుకొని బాలికలకు భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా పిల్లలు మంచినీరు త్రాగేందుకు 50స్టీల్ గ్లాసులు కేజీలు అన్నం వండేందుకు గిన్నెను అందజేయనున్నట్లు కోటయ్య తెలిపారు.

### యుటీఎఫ్ రాష్ట్రకమిటీ సభ్యుడిగా రాంబాబు

బోనకల్, జనవరి 16,, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వల్లకొండ రాంబాబు సోమవారం ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు ఈ నెల 13,14వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో జరిగాయి. ఈ మహాసభల్లో ఖమ్మం జిల్లా టీఎస్ యుటీఎఫ్ కోశాధికారిగా ఉన్న రాంబాబు రాష్ట్ర సభ్యునిగా ఎన్నికయ్యారు. అనంతరం రాంబాబు బోనకల్ మండలంలోని పెద్ద బీరవల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటీఎఫ్ బోనకల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భూపతి ప్రీతం, గుగులోతు రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు సాదాబాబు, మండల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు రాంబాబుకు అభినందనలు తెలిపారు.

### 18న తారకరామారావు 27వ వర్ధంతి

బోనకల్, జనవరి 16,, ప్రభాతవార్త :

ఈ నెల 18న విశ్వవిఖ్యాత నట సార్వభౌమ తెలుగు ప్రజలు ఆనాడు దేవుడు నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి సందర్భంగా బోనకల్ మండలం పాత పార్టీ ఆఫీస్ దగ్గర ఉదయం 10గంటలకు అన్న చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించుట జరుగుతుందన్నారు. అలాగే అన్నదాన కార్యక్రమం కూడా కలదు. మండలంలో అన్ని గ్రామాల్లో అన్నకి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించవల్సిందిగా కోరుచున్నాము. సాయంత్రం 6గంటలకు చిరునోముల గ్రామంలో నందమూరి కోరుచున్నాము. సాయంత్రం 6గంటలకు చిరునోముల గ్రామంలో నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం పూజ్యులు, తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మధిర నియోజకవర్గ ఇన్‌చార్జి, ప్రజావైద్యులు వాసిరెడ్డి రామనాథం ప్రారంభోత్స వం చేయుచున్నారు. అలాగే ఉదయం 9:30 గంటలకు రాయన్నపేట గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ఠ కొరకు డా॥ వాసిరెడ్డి రామనాథం భూమి పూజ చేయుచున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మండల నాయకులు, మండల పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు, రాష్ట్ర నాయకులు, అభిమానులు, సానుభూతిపరులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమంను జయప్రదం చేయవల్సిందిగా కోరారు.

### ఎన్నికల్లో లబ్ధికోసమే జిందాల్‌కు కట్టబెట్టడం

బయ్యారం జనవరి 16 ప్రభాతవార్త

రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ జిందాల్ కంపెనీ అప్పగించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని దీనిని తాము అడ్డుకుంటామని ఉక్కుసాధన కమిటి హెచ్చరించింది .సోమవారం సాధన కమిటి అధ్యర్యంలో అఖిలపక్ష పార్టీలు సాధనకమిటి కన్వీనర్ గౌని ఐలయ్య,కోకన్వీనర్ మందారాజన్న అధ్యర్యంలో సమావేశం జరిగింది. ప్రయివేట్ పరిశ్రమ ఏర్పాటును నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని బయ్యారంలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చెయ్యాలని కోరారు.




## కూనంనేని ఆటవిడుపు

*కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:*



పార్టీ సమావేశాలు, ప్రజా ఉద్యమాలు, రాష్ట్ర వ్యాప్త పర్యటనతో నిత్యం బిజీగా ఉండే సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ఉల్లాసంగా... ఉత్సాహంగా గడిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పట్టణంలోని రామాటాకీస్ ఏరియాలో ఆటవిడుపుగా యువకులు, పిల్లలతో సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసి ఉత్సాహాన్ని నింపారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల జోసెఫ్, రావర్ల శ్యాం, రాజనీకుమార్, రాకేష్, చిన్ను, టింకు, వినయ్, ఉగ్గు, రమేష్, శేఖర్, హుమాయిన్, బాజాజు రవి పాల్గొన్నారు.

## ఈ నెల 20న విద్యుత్ వినియోగదారులతో సమావేశం

*కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారుల సమస్యలు, పరిష్కార మార్గాలపై ఈ నెల 20వ తేదీన రైటర్‌బస్తీలోని కొత్తగూడెం క్లబ్‌లో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తున్నట్లు టీఎస్ఎన్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ రమేష్ తెలిపారు. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ప్రతినిధులు పాల్గొంటారని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మైనార్టీ రుణ ప్రణాళికను రూపొందించాలి

*కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:*



రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా నిరుద్యోగ మైనార్టీ యువతకు అందిస్తున్న రుణాల్లో మండలాల, మున్సిపాలిటీ వారీగా మైనార్టీ రుణ ప్రణాళికను వెంటనే రూపొందించాలని జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషా కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన గ్రీవెన్స్‌డేలో పాల్గొని కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సర్వర్ మియా, హుస్సేన్ ఖాన్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అభినందనలు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 16 - ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టరేట్‌లో సోమవారం నుంచి విధులు చేపట్టి విధి నిర్వహణ ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ అనుదీప్‌కు ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ ఖాసీం, ఉపాధ్యక్షుడు చిట్టిమళ్ల బ్రహ్మాంచారి, జ్యోతిరాణి, శర్మ పాల్గొన్నారు.



## ప్రజావాణిలో వచ్చిన వినతులు పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలి: కలెక్టర్

*కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:*

ప్రజావాణిలో వచ్చిన వినతులు పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు భవనంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యల వినతులను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రతీ పౌరుడు సామాజిక అవగాహన పెంచుకోవాలి

*కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:*



ప్రస్తుతం భారతదేశంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వక్తలు పేర్కొన్నారు. ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఒక అవగాహన అనే అంశంపై ప్రకృతి ఆశ్రమంలో, సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు పాల్గొని మాట్లాడారు. ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్ మాటున దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, నాగా సీతారాములు, జి.శ్రీకాంత్, రామనాథం, నబీ సాహెబ్, మారపాక రమేష్, హరిప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబురాలు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 16 - ప్రభాతవార్త:*

సంక్రాంతి పండుగ సంబురాలు ఘనంగా జరిగాయి. గంగిరెద్దులకు పసుపు, కుంకుమలతో పూజ చేసిన నూతన వస్త్రాలు పెట్టి చేసుకున్న పిండి వంటలు ఆహారంగా అందించారు. జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తన కుటుంబ సభ్యులతో పండుగను సంతోషంగా జరుపుకున్నారు. మహిళలు అందరూ కలిసి ఇంటి ముందు రంగవల్లులు దిద్ది గొబ్బెమ్మలు పెట్టి రేగి పండ్లు వేసి పసుపు, కుంకుమ పూలతో పూజ చేశారు. పిల్లలతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు.



## విజేతలకు బహుమతులు పంపిణీ

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 16 - ప్రభాతవార్త:*



మండలంలోని ఉమ్మడి బంగారుచెలక పంచాయతీ లక్ష్మీపురంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల జ్ఞాపకార్థంగా గత మూడు రోజులుగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం పోటీల్లో గెలుపొందిన జట్లకు సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పాల్గొని ఆర్లగండి జట్టుకు మొదటి బహుమతిని, బొజ్జలగూడెం జట్టుకు రెండో బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, పూర్ణ, కంటెం శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ కంటెం సత్యనారాయణ, కొమరం లలిత, చింతకుంట సర్పంచ్ రాజబాబు, మాజీ ఎంపీటీసీ దారా శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై డైరీలు, ఉద్యాన క్యాలెండర్లు ఆవిష్కరించిన కలెక్టర్

*కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:*

ఆయిల్‌ఫామ్ సాగుపై ఆయిల్‌ఫామ్ డైరీలు, ఉద్యాన క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, పంట మార్పిడి, డిమాండ్ ఉన్న పంటల సాటుపై అవగాహన కల్పించేందుకు ఈ డైరీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి మరియన్న, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయాధికారి అభిమన్యుడు, డీపీఆర్వో శ్రీనివాసరావులు పాల్గొన్నారు.



## వార్తా పత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ, ఎస్సై, ఎంపీటీసీలు

*కొత్తగూడెం క్రైం, జనవరి 16 - ప్రభాతవార్త:*



నూతన సంవత్సరం సందర్భంగా వార్తా దినపత్రిక రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ, లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్, శ్రీనగర్ కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మల చేతుల మీదుగా ఈ క్యాలెండర్లను ఆవిష్కరించారు. వార్తా పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫర్ శంకర్, కొత్తగూడెం మున్సిపాలిటీ రిపోర్టర్ క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.





# మాతృమూర్తి అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్మీడే

**- మాజీ సైనికులను సన్మానించిన ఎమ్మెల్యే వనమా**




కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో ఉన్న టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆదివారం మాతృమూర్తి అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో 75వ ఇండియన్ ఆర్మీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు 1971 సంవత్సరంలో పాకిస్తాన్ యుద్ధంలో పాల్గొన్న మాజీ సైనికులను శాలువాతో ఘనంగా సత్కరించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. దేశం కోసం ఇండియన్ ఆర్మీ జవాన్లు సేవలు మరువలేనివని, ఈ రోజు ప్రశాంతంగా ఉన్నామంటే అది ఆర్మీ కృషి వల్లనేనని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, కౌన్సిలర్ కోలాపురి ధర్మరాజు, దిశ కమిటీ సభ్యురాలు మల్లెల ఉషారాణి, మునీరా, మాతృమూర్తి అమ్మ సేవా సమితి అధ్యక్షుడు నరేందర్, నాగమణి, దీప్తి, బొమ్మెర శ్రీనివాస్, రజిని, సేవా సభ్యులు, మాజీ సైనికులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్**

జూలూరుపాడు, జనవరి 16 - ప్రభాతవార్త:



ఈ నెల 18వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ పాల్గొనే భారీ బహిరంగ సభకు జూలూరుపాడు మండలం నుంచి గ్రామ గ్రామాన ప్రతీ ఒక్క కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరుకావాలని, ఈ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చావా వెంకట్, రామారావు, మాజీ ఎంపీపీ మూడ్ చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ కోడెం సీతాకుమారి, దుద్దుకూరి నాగేశ్వరరావు, ధరావత్ నాగేశ్వరరావు, సాయిల లక్ష్మణరావు, బానోత్ హరిలాల్, లేళ్ల శ్రీనివాస్‌రెడ్డి, వాంకుడోత్ వెంకన్న, ఏన్కూరు జెడ్పీటీసీ బాదావత్ బుజ్జి, బాలాజీ, మాలోత్‌నరసింహారావు, నిమ్మటూరి కనకయ్య, గుమ్మడి మహేష్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభకు భారీగా తరలి రావాలి

చుంచుపల్లి, జనవరి 16 - ప్రభాతవార్త:



ఖమ్మంలో ఈ నెల 18వ తేదీన జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మండల అధ్యక్షుడు ఉమర్ ఆధ్వర్యంలో రుద్రంపూర్‌లో జరిగిన సమావేశంలో కార్యకర్తలు, నాయకులకు అవగాహన కల్పించారు. ఈ బహిరంగ సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జలగం యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ కిట్స్ పంపిణీ

పాల్వంచ రూరల్, జనవరి 16 - ప్రభాతవార్త: మండలంలోని జలగం యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని యానంబైలు గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్లనేడ అందించారు. జలగం యువసేన నాయకులు బుడగం రవి, కిరణ్, నాగేశ్వరరావు, రాజేష్, వీరన్న, సురేష్, మహేష్, విక్రం, యువత పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ బహిరంగ సభకు 3 వేల మంది

**- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు జేవీఎస్ చౌదరి**


కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:



ఈ నెల 18వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే భారీ బహిరంగ సభకు విద్యాసంస్థల అధినేత జేవీఎస్ చౌదరి ఆధ్వర్యంలో సుమారు 3 వేల మందితో సభకు హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హాజరయ్యే బహిరంగ సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఉద్యమ పార్టీగా ఆవిర్భవించిన టీఆర్ఎస్, బీఆర్ఎస్ పార్టీగా ఆవిర్భవించిన తరువాత ఖమ్మం జిల్లాలో మొట్టమొదటి బహిరంగ సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉద్యమకారులు పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సుమారు 3 వేల మందితో ఈ సభకు తరలి వెళ్తున్నామని, జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ బహిరంగ సభ ఖమ్మం జిల్లా రాజకీయాలను మరో మలుపు తిప్పనుందని, బహిరంగ సభ వేదికగా తెలంగాణ ఉద్యమకారులకు తగిన ప్రాధాన్యత ఇవ్వనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి మాయావతి జన్మదిన వేడుకలు

కొత్తగూడెం టౌన్, జనవరి 16 - ప్రభాతవార్త: బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి బెహెన్ కుమారి మాయావతి 67వ జన్మదినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలన బాధ్యతలు నిర్వర్తించి పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. సఫాయి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించి 23 జిల్లాల్లో అన్ని హంగులతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించారని వివరించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, సాయి, అసెంబ్లీ మహిళా కన్వీనర్ కోలా మల్లిక, నాగుల రవికుమార్, తాటిపాముల హరికృష్ణలు పాల్గొన్నారు.






## ధన్బాద్‌లో కొత్త క్వార్టర్లను నిర్మించవద్దు

కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:



సింగరేణి కార్మిక ప్రాంతమైన ధన్బాద్ పంచాయతీలో కొత్త క్వార్టర్ల నిర్మాణం చేయవద్దని స్థానిక ప్రజలు, మాజీ కార్మిక కుటుంబాల వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌కు స్థానిక ప్రజలు వినతి పత్రం అందజేశారు. కొత్త క్వార్టర్ల నిర్మాణం కోసం రుద్రంపూర్, ధన్బాద్, గౌతంపూర్‌లలో కొత్త క్వార్టర్ల కోసం సరేవ చేశారని, ఈ క్వార్టర్ల నిర్మాణంతో ఎన్నో ఏళ్లుగా ఇక్కడ ఉంటున్న తమకు అన్యాయం జరుగుతుందన్నారు. కంపెనీ క్వార్టర్లతో పాటు సొంత ఇళ్ల వారికి కూడా అన్యాయం జరుగుతుందని, కాబట్టి కొత్త క్వార్టర్ల నిర్మాణం చేయవద్దని కోరారు. ఈ విషయంపై జీఎంతో మాట్లాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, నిమ్మల రాజేశ్వరరావు, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎండీ సత్తార్‌పాషా, ధన్బాద్ వాస్తవ్యులు ఒడేలు, శంకర్, రాజేశ్వరరావు, సూరిబాబు, కీర్తి కుమార్, చంద్రశేఖర్, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంపై సమావేశం

చండ్రుగొండ, జనవరి 16 - ప్రభాతవార్త:



కంటివెలుగు కార్యక్రమంపై చండ్రుగొండ రైతు వేదికలో మండల కంటి వెలుగు ప్రత్యేక అధికారి కే.సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, డాక్టర్ తనుజ, ఎంపీవో, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## దంతెలబోరలో ముగ్గుల పోటీలు

పాల్వంచ రూరల్, జనవరి 16 - ప్రభాతవార్త: మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందించారు. మొదటి బహుమతి కోటేటి ప్రియాంకతో పాటు రెండో బహుమతి అనూష, మూడవ బహుమతి బండ్ల నాగేశ్వరిలకు లాయర్ సంజీవరావు, సిద్దెల శ్రీనివాసరావుల చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో శివశేఖర్, రాంబాబు, గద్దల రాము, తిరుపతిరావు, ఆదిలక్ష్మీ, శ్రీను, సాయి పాల్గొన్నారు.



# అందని నిరుద్యోగ భృతి ?



**నాలుగేళ్లుగా నెరవేరని**
**సీఎం కేసీఆర్ హామీ**
**ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు**
**కూడా ఇవ్వని ప్రభుత్వం**
**ప్రభుత్వం తీరుపై గుర్రుగా**
**ఉన్న నిరుద్యోగులు**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

నిరుద్యోగులకు బృతి కల్పిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చి నాలుగేళ్ల కావస్తుంది.ఆయినా ఇంతవరకు ఆపథకం గురించి ఎక్కడ ప్రస్తావించడం లేదు.దీంతో నిరుద్యోగులు తీవ్ర నిరాశ,నిస్పృహలకు గురవుతున్నారు.నిరుద్యోగ భృతి కల్పించకపోయినా వివిధ కార్పోరేషన్ల ద్వారా అయినా ఉపాధి కల్పించేందుకు సబ్సిడీ పథకాలను అమలు చేయక పోవడంతో నిరుద్యోగ యువత ప్రభుత్వం తీరుపై కన్నెర్ర చేస్తున్నారు.. 2018 డిసెంబరులో జరిగిన ముందస్తు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగులకు నెలకు 3,016 రూపాయల చొప్పున నిరుద్యోగ భృతిని కల్పిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఎన్నికలు జరిగి రెండోసారి గద్దెనెక్కిన టీఆర్ఎస్(బీఆర్ఎస్)ప్రభుత్వం నిరుద్యో భృతి హామీ అటకెక్కించింది.కనీసం దాని ఊసు కూడా ఎత్తడం లేదు.జిల్లాలో ప్రతి ఏటా అనేక మంది ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా మారుతున్నారు.ప్రైవేటు పరంగా ఉద్యోగాల వేటలో ఉన్నారు.ప్రైవేట్‌లో కూడా పోటీ పెరగడంతో నామ మాత్రంగా వేతనాలను ఇస్తున్నారు.ఎక్కువ శతం హైదరాబాదు లాంటి నగరాల్లోనే ప్రైవేటే ఉద్యోగాలు ఉన్నాయి.కానీ వాళ్ల ఇచ్చే వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కరోనా కారణంగా పలు పరిశ్రమలు ముత పడి ఇప్పుడిప్పుడే ఆయా రంగాలు కోలుకుంటున్నప్పటికీ గతంలో ఇచ్చిన వేతనాలకంటే తక్కువగా ఇస్తున్నారని వారంటున్నారు.ప్రభుత్వం శాఖల్లో ఖాళిగా ఉన్నటువంటి పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు జారీ చేస్తున్నప్పటికీ,తీవ్రమైన పోటీ నెలకొన్నది.

**పెరగని ఉద్యోగులు**

పాలనా సౌలభ్యం కోసం 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసిన విషయం తెలిసిందే.అలాగే కొత్తగా పలు రెవిన్యూ డివిజన్లు,మండలాలను ఏర్పాటు చేశారు కానీ ఆ మేరకు ఏమాత్రం పోస్టులను పెంచలేదు కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలే ఉండవని,అన్ని ప్రభుత్వ ఉద్యోగాలే ఉంటాయని చెప్పిన సీఎం కొన్ని శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టులను భర్తీ చేస్తున్నారని నిరుద్యోగులు చెబుతున్నారు.ప్రతి పంచాయతీకి ఒక కార్యదర్శిని నియమించాలనే లక్ష్యంతో ఆ పోస్టులను మూడేళ్లలోనే పర్మినెంట్ చేస్తామని చెప్పి కాలయాపన చేస్తుండంతో సదరు ఉద్యోగులు నిరాశకు గురవుతున్నారు. నీళ్ల,నిధులు, నియామకాలు అనే నినాధంతో ఏర్పడ్డ తెలంగాణలో యువకుల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం పోస్టులను భర్తీ చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి.ఉద్యోగాలు భర్తీ చేయక పోయినా ఇస్తామన్న నిరుద్యోగ భృతిని కూడా ఇవ్వక పోవడంతో నిరుద్యోగులు ప్రభుత్వం తిరుపై మండి పడుతున్నారు. గతంలో ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ కార్పోరేషన్ల ద్వారా నిరుద్యోగులకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు గాను బ్యాంకుల అనుసంధానంతో సబ్సీడీ రుణాలు అందించే వాళ్లు. ఎస్సీ,ఎస్టీలకు అంతంత మాత్రంగానే రుణాలు ఇస్తున్నారు బీసీలకైతే సబ్సిడీ రుణాలు అందని ద్రాక్షగానే మిగిలాయి.ఎన్నికలు వచ్చినప్పుడే నామ మత్రంగా కొందరికి రుణాలు ఇస్తున్నారు.2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ రుణాలు కొందరికి మాత్రమే ఇచ్చి,అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికి కూడా రుణాలు ఇచ్చిన దాఖాలాలు లేవు.ఉద్యోగాలు,సబ్సిడీ రుణాలు ఇవ్వక,నిరుద్యోగ భృతి ఇవ్వక నిరుద్యోగులు చాలా ఇబ్బందుల పడుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిరుద్యో భృతి హామీ నెరవేర్చాలని నిరుద్యోగ యువత డిమాండ్ చేస్తున్నారు.

# సింగరేణి కార్మిక వర్గం ఖమ్మం సభకు తరలి రావాలి

**-మణుగూరు ఏరియా**
**టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు**
**వి.ప్రభాకర్‌రావు**



*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి16:*

ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు సింగరేణి కార్మిక వర్గం భారీ ఎత్తున తరలి రావాలని టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ జయశంకర్ సార్ భవన్ టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మిక వర్గానికి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతోపాటు నూతన హక్కులు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సీఎం కేసీఆర్‌కు యావత్ సింగరేణి కార్మిక వర్గం అండగా నిలవాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం సింగరేణి సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటీకరణ పేరుతో బడాబాబులకు కట్టబెట్టాలని చూస్తుందన్నారు. సింగరేణి సంస్థలను బతికించుకోవాలంటే బీజేపీ పాలనకు సమాధి కట్టాలని పిలుపు ఇచ్చారు. ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ సభ చరిత్రలోనే నిలిచిపోయే భారీ బహిరంగ సభ అని, మణుగూరు ఏరియా నుండి కార్మిక వర్గం పెద్ద ఎత్తున తరలి వచ్చి భాగస్వామ్యం వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు అబ్దుల్ రవూఫ్, డి.వీరభద్రయ్య, కాపా శివాజీ, బానోతు కృష్ణ, వర్మ, సీహెచ్‌వీ రెడ్డి, అశోక్, బుర్ర వెంకటేశ్, ఆయా గనులు, డిపార్టుమెంట్ల ఫిట్ సెక్రటరీలు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దానధర్మ ట్రస్టు ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి16:*



మణుగూరు దానధర్మ ట్రస్టు అధినేత గంటా రాధా ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు, అశ్వాపురం మండలాల్లో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. మణుగూరు మండలంలోని కమలాపురం, చినరావిగూడెం, అన్నారం, అశ్వాపురం మండలం పాములపల్లి, భట్టమల్లయ్యవారి గుంపు, బట్టీల గుంపు, కళ్యాణపురం తదితర గ్రామాల్లో దుప్పట్లు పంపిణీ చేసినట్లు ట్రస్టు నిర్వహకురాలు తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

*సారపాక, ప్రభాతవార్త:*

ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం ఖమ్మంలో జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ భారీ బహిరంగ సభ విజయవంతం చేయాలని కోరుతూ పినపాక శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలు మేరకు, బూర్గంపహాడ్ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత పిలుపు మేరకు సారపాకటౌన్ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్ అధ్యక్షతన సోమవారం గాంధీనగర్ ఒడియా క్యాంప్, భాస్కర్‌నగర్, డబుల్ బెడ్ రూమ్ ఏరియాలోని గ్రామాల్లో పర్యటించి ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు భారీ ఎత్తున పార్టీ నాయకులు,



కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాలు, ప్రజలు ఖమ్మం సభకి తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఏసోబు, మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ, వల్లేపు బొబ్బిలి, భూక్య కృష్ణలక్ష్మణ్, ఒర్సు, సుబ్బారావు, నాగసురేష్; కాకాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరుకు పంచాగ్నుల రజనీకర్, హైమావతి దంపతులు రూ.1,00,000 విరాళం సమర్పించారు. సోమవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన దర్శనంతరం విరాళంను ఆలయ అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఎస్సీ వర్గీకరణ విషంలో వైఖరి మార్చుకోవాలి



*కొత్తగూడెం, జనవరి 16 - ప్రభాతవార్త:*

ఎస్సీ వర్గీకరణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ వైఖరి మార్చుకోవాలని ఎంపీ నామా నాగేశ్వరరావుకు బీఆర్ఎస్ మాలవమానాడు జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ కోరారు. సోమవారం ఎంపీ నామా నాగేశ్వరరావును కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దాసరి అశోక్, బూసుమళ్ల కనకరాజు, పురుషోత్తం గుంటి, రాజశేఖర్, రాజేష్, మూర్తి, కార్తీక్, రాజేందర్, అమృతరావు, నారాయణలు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

*పాల్వంచ, జనవరి 16 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన జిల్లా నాయకులు కలెక్టర్‌ను కోరారు. సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, సురేష్ నాయక్, రాందాస్ నాయక్, గుగులోత్ భద్రు, నాగరాజు, భద్రం నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ బహిరంగ సభకు గ్రానైట్ పరిశ్రమలు సంపూర్ణ మద్దతు

**15వేల మందితో ర్యాలీగా సభకు హాజరు**

**ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ వెల్లడి**




**ఖమ్మం, జనవరి 16, ప్రభాతవార్త :**
ఈ నెల 18న ఖమ్మంలో జరిగే కేసీఆర్ భారీ బహిరంగ సభకు గ్రానైట్ పరిశ్రమలు దానిఅనుబంధ సంఘాలు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ అద్యక్షులు ఉప్పల వెంకటరమణ వెల్లడించారు. సోమవారం ఖమ్మంలో జరిగిన ఖమ్మం గ్రానైట్ స్లాబ్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... గ్రానైట్ పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడిన తెలంగాణ ప్రభుత్వానికి రాజకీయాలకు అతీతంగా తమ మద్దతు ఉంటుందని ఈ నెల 18న జరిగే బహిరంగ సభకు గ్రానైట్ పరిశ్రమలు అనుబంధ పరిశ్రమల నుంచి యాజమాన్యాలు, కార్మికులు, 15వేల మందితో భారీ ర్యాలీగా హాజరౌతున్నట్లు ఆయన తెలిపారు. రాయల్టీని ఒక పైసా కూడా పెంచకుండా స్లాబ్ విధానాన్ని కొనసాగిస్తూ నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తూ గ్రానైట్ పరిశ్రమను ఈ ప్రభుత్వం కాపాడుతూ వస్తుందని, కానీ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన ఆర్థిక మాద్యమంలో గ్రానైట్‌ను అమ్ముకోవడానికి మార్కెట్ లేకపోవడం తీవ్ర సంక్షోభంలో నెట్టివేయబడిందన్నారు. ఇలాంటి పరిస్థితులలో సబ్సిడీలు, సి పారమ్స్, పెరిగిన గ్రానైట్ క్వారీ ప్లీజ్‌లకు సంబందించి వాటి పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చినందున ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. ఈ సమావేవంలో అసోసియేషన్ మాజీ అద్యక్షులు పారా నాగేశ్వరరావు, జనరల్ సెక్రటరీ నల్ల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి దొడ్డ రాకేష్, పుసులూరి నరేందర్, వేముల రవికుమార్, తాళ్ళూరి కోటేశ్వరరావు, పాటిగండ్ల యుగంధర్, ఎస్‌కె ఖాసీం, ఆనంద్, రమేష్, పాల్గొన్నారు.




# ఖమ్మం జిల్లా కీర్తి కిరీటం...!

**ప్రారంభానికి సిద్ధమైన నూతన కలెక్టరేట్ భవనం**

**కలెక్టర్ విపి గౌతమ్**

**ఖమ్మం, జనవరి 16, ప్రభాతవార్త :**



సకల సౌకర్యాలు, విశాలమైన గదులు, ఆధునిక హంగులు, చుట్టూ అందమైన హరితవనంతో నందనవనాన్ని తలపించేలా అందరికి అందుబాటులో ఉండేలా వివి పాలెం జాతీయ రహదారి ప్రక్కన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిర్మాణం పూర్తి అయ్యి ప్రారంభోత్సవానికి సిద్దం అయినట్లు జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఈ భవనాన్ని ఈ నెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లాంఛనంగా ప్రారంభించనున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిల్లీ ముఖ్యమంత్రి భగవత్ మాన్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ లు పాల్గొనున్నారని ఆయన తెలిపారు. 2010 ఎకరాల విస్తీర్ణంలో జీప్లస్ 2పద్దతిలో భవన నిర్మాణం చేపట్టినట్లు ఆయన అన్నారు. అన్ని జిల్లా కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా జిల్లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం భవనం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి జిల్లాలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 53.20కోట్ల నిధులతో నిర్మాణం పూర్తి చేసినట్లు ఆయన అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో 39శాఖలకు గదులను కేటాయించినట్లు, కలెక్టర్, అదనపు కలెక్టర్ల కోసం మూడు చాంబర్లను, విజిటర్స్, వెయింటింగ్ హాల్‌తో పాటు, ఇంటిగ్రేటెడ్ మీటింగ్ హాల్‌ను నిర్మించినట్లు ఆయన తెలిపారు. కలెక్టర్ ఇద్దరు అదనపు కలెక్టర్‌లు, పరిపాలనా అధికారి చాంబర్లను కెస్ట్ సీలింగ్ (సెంట్రల్ ఏసీ) చేసినట్లు, సమీకృత సమావేశ మందిరాన్ని సైతం సెంట్రల్ ఏసీగా చేపట్టినట్లు ఆయన అన్నారు. జీ+2 పద్దతిన నిర్మించిన సముదాయానికి అంతర్గత రోడ్ల నిర్మానం పూర్తి చేసినట్లు పై అంతస్తులలోకి చేరుకునేందుకు రెండు లిఫ్టలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. అన్ని ప్రభుత్వ శాకల కార్యాలయాలు ఒకే చోట ఉండేలా నిర్మాణమైన ఈ భవనం ఖమ్మం జిల్లా కీర్తి కిరీటంలో మరో కలికితురాయిగా నిలువనుంది.

# బడుగు బలహీన వర్గాలపై దాడులు ఏమైనా చర్య

**ఆల్ ఇండియా క్రిస్టియన్ ముస్లీం దళిత ట్రైబుల్ వెల్ఫేర్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు**

**రాష్ట్ర వ్యాప్తంగా సభ్యులు సమావేశాలు**



**ఖమ్మం, జనవరి 16, ప్రభాతవార్త :**
దేశ చరిత్రలోనే మొదటిసారిగా క్రైస్తవులు, ముస్లీంలు, దళితులు, గిరిజనులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఆల్ ఇండియా క్రిస్టియన్ ముస్లిం దళిత ట్రైబల్ వేల్పేర్ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డా॥ రాదపుడి ప్రదీప్‌శ్యామ్ తెలిపారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... బీజేపీ ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ వంటి కొన్ని శక్తులు దళితులు క్రిస్టియన్‌లు,ముస్లీంలు గిరిజనలు బడుగు బలహీన వర్గాలపై నిత్యం దాడులు చేస్తున్నారని ఇది హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో చేస్తున్నారని ఇది హేయమైన చర్య అని అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరు నివసించే హక్కు ఉందని కానీ దళితులను క్రిస్టియన్లను ముస్లీంలపై దాడులకు పాల్పడుతూ మసీదులు, చర్చిలు కూల్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం అజయ్‌కుమార్ మాట్లాడుతూ... దళితులు గిరిజనులు ముస్లీం మైనార్టీలపై జరుగుతున్న దాడులు ఏదో ఒకచోట నిత్యం జరుగుతూనే ఉన్నాయని వీటిని నివారించేందుకు ప్రజల్లో చైతన్య కల్పించేందుకు ఈ నెల 23న వరంగల్‌లో సింహాగర్జన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2 తెలుగు రాష్ట్రాలలో పెద్దఎత్తున సభలు సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు ఆయన తెలిపారు. బీజేపీ, బజరంగ్దళ్, ఆర్ఎస్ఎస్ వంటి కొన్ని శక్తులు నిత్యం అగద్కాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని కొన్ని రాజకీయ పార్టీలు కూడా వారికి వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. ఈ దాడులను నివారించేందుకు జాతీయ స్థాయిలో జేఏసీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జాతీయ అధ్యక్షులుగా డా॥ రాచపూడి ప్రదీప్‌శ్యామ్, ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడిగా జాన్‌బాబు, తెలంగాణ అధ్యక్షుడిగా ఎండి ఫయాజ్, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం అజయ్‌కుమార్, జాన్‌బబు చీఫ్ అడ్వైజర్‌గా అన్సారి సామేలు, బాబురావు, రవి, గాలి, వినోద్‌కుమార్, కమిటీ సభ్యులుగా సంరోషన్ తదితరులు ఈ కమిటిలో ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 23న వరంగల్‌లో జరిగే సింహాగర్జన మహాసభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఈ నెల 18న ఖమ్మంలో ప్రతిష్టాత్మకంగా బీఆర్ఎస్ సభ

**-ప్రతి గ్రామం నుండి ప్రజలు ఉత్సాహంగా సభకు తరలిరానున్నారు**

**-పినపాక నుండి 240 బస్సుల్లో సభకు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి16:**
ఈ నెల 18న ఖమ్మంలో జరిగే సభ ఎంతో ప్రతిష్టాత్మకమైందని, సభకు ఇతర రాష్ట్రాల సీఎంలు, ఆయా పార్టీల జాతీయ నాయకులు రానున్నారని, జనం సభను విజయవంతం చేసేందుకు ఉత్సాహంగా తరలి రానున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "ప్రభాతవార్త"తో మాట్లాడారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు ఎంతో కృషి చేస్తున్నారని అందుకు అనుగుణంగా ప్రజలు సభకు తరలి వచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. పినపాక నియోజకవర్గం నుండి 240 బస్సులు, సుమారు 200లకు పైగా కార్లలో సభకు జనం రానున్నారన్నారు. పినపాక నియోజకవర్గం నుండి సుమారు 14వేల మందిని జన సమీకరణ చేయడం జరుగుతుందన్నారు. ఖమ్మం సభ అత్యంత కీలకమైనదని, అందరూ సీఎం కేసీఆర్ ఖమ్మం సభలో ఏం చెప్పబోతున్నారోనని ఆసక్తిగా చూస్తున్నారన్నారు. యావత్ దేశం తెలంగాణ వైపే చూస్తోందని ఖమ్మం సభ దేశ రాజకీయాల్లో నవశకానికి కీలకం కానున్నదన్నారు. ఖమ్మంకు పెద్ద ఎత్తున తరలివచ్చే జనంతో ప్రభంజనం కానున్నదన్నారు. ఈ సభతో రాజకీయాల్లో పెను మార్పు రానున్నదన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ సభకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఆయా పార్టీ నేతలు ఒకే వేదికపైకి వచ్చి ప్రజలకు సందేశమిచ్చే మహోన్నత ఘట్టానికి వేదిక కాబోతుందన్నారు. బీఆర్ఎస్ ఏర్పడిన తరువాత పార్టీ ఏర్పాటు చేసిన ఖమ్మం సభపై యావత్ దేశం దృష్టి సారించిందని ఆయన అన్నారు. ఈ సభకు సీఎం కేసీఆర్‌తోపాటు ముగ్గురు సీఎంలు, కేజ్రీవాల్, విజయన్, భగవంత్‌మాన్, మాజీ సీఎం అఖిలేష్‌యాదవ్‌తోపాటు ఆయా పార్టీల జాతీయ నాయకులు తదితరులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

# దళితుల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్ద పీట

**- రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బీ.శ్రీనివాస్**

**మణుగూరు, ప్రభాతవార్త, జనవరి16:**
నిరుపేద దళితుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అన్నింటా పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో దళిత బంధువు యూనిట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు దళిత బంధువు ద్వారా అందజేస్తాయన్నారు. దళిత జాతి సీఎం కేసీఆర్‌కు రుణపడి ఉంటుందని అన్నారు. ఎలాంటి షురీటి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధువు ద్వారా రూ.10లక్షలు లబ్ధిదారులకు బ్యాంకు అకౌంట్‌లో జమ చేస్తుందన్నారు. ప్రతి దళితుడు ఈ పథకం ఉపయోగించుకుని జీవితాల్లో వెలుగులు నింపుకోవాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దళిత రక్షణ నిధి కోసం దళిత బంధువు నుండి రూ.10 వేలు, ప్రభుత్వం నుండి రూ.10 వేలు, కలెక్టర్ ఆధీనంలో రక్షణ నిధి ఉంటుందన్నారు. ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నాయకత్వంలో దళిత బంధువు పథకం దిగ్విజయంగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి జి.ముత్యం, సిబ్బంది జె.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# వేలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పిన తిప్పారెడ్డి ఇకలేరు

***అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.***

అశ్వాపురం, పినపాక, దుమ్ముగూడెం మండలాలలో వేలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పిన తిప్పారెడ్డి నారాయణరెడ్డి(83)మొండికుంటలోని తన స్వగృహంలో ఆదివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. 1964వ సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా విధుల్లో చేరిన ఆయన మల్లెలమడుగు ప్రభుత్వ పాఠశాలకు ప్రధమ ఉపాధ్యాయుడిగా, స్థానికుడిగా పాఠశాలను ఏర్పాటుచేయడంలో కీలకపాత్ర పోషించారు. అనంతరం చింతిర్యాలగూడెం, జగ్గారం, మిట్టగూడెం, గడ్డంపల్లి, జానంపేట, దుమ్ముగూడెం పాఠశాలల్లో పనిచేసి 2002వ సంవత్సరంలో అమ్మగారిపల్లి పాఠశాలలో ఉద్యోగవిరమణ పొందారు. ఆయన పెద్దకుమారుడు అమెరికాలో వున్నందున మంగళవారం ఉదయం మృతుడి అంత్యక్రియలు నిర్వహించనున్నారు.



**ప్రభుత్వవిప్ రేగాతో పాటు పలువురి సంతాపం**

ప్రభుత్వవిప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు, మొండికుంట సర్పంచ్ ఉపసర్పంచ్‌లు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, ఎంపీటీసీ కమటం నరేష్, జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కోడి అమరేందర్, సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి, దైద నారాయణరెడ్డి మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

## దివ్యాంగుడికి ఆర్థికసాయం అందజేసిన గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్

***అశ్వాపురం,జనవరి16,ప్రభాతవార్త.***



మండలపరిధిలోని జగ్గారం గ్రామానికిచెందిన పిండి వీరయ్య అంధుడు కావడంతో అతని ఇంట్లోవున్న మరుగుదొడ్డి, స్నానపుగది పూర్తిగా ధ్వంసం కావడంతో పున:నిర్మాణానికి ఆర్థికస్తోమత లేక గౌతమీ స్ఫూర్థి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన వారు 25వేల రూపాయలు ఆర్థికసాయం అందజేయడానికి అంగీకరించి, సోమవారం అడ్వాన్స్‌గా 10వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం రాంబాబు, ఫౌండేషన్ సభ్యులు కె సోమయ్య, మేస్త్రీ తోట వెంకట్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియా వేదికగా పాయంపై కౌంటర్

**విప్,రేగా కాంతారావు**

***మణుగూరు రూరల్,జనవరి 16 ప్రభాతవార్త:***

పనికి రానోడని నియోజకవర్గ ప్రజలు పక్కన పెడితే ఈయన తెచ్చిన పనులు నేను ఇంకా ప్రారంభిస్తున్నానట.. పెద్ద జోక్ అని..గోదావరి నది మీద చినరాయిగూడెం నుండి పర్ణశాల బ్రిడ్జి నిధులు ఎటు పోయాయో కూడా తెలియని సోయి లేనోడివి..నువ్వు నిధులు తెస్తే నేను ప్రారంభిస్తున్నాన..అంటూ సోషల్ మీడియా వేదికగా మాజీ ఎమ్మెల్యే పాయంపై ప్రభుత్వ విప్ రేగా గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. ఇటీవల మణుగూరు మండల కేంద్రం తోగ్గూడెం సమ్మక్క-సారలమ్మ గుడి సమీపంలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన సభలో మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు విప్, రేగాపై తీవ్రంగా మండి పడ్డారు. తన హయంలో తాను తీసుకు వచ్చిన నాలుగు వందల కోట్ల రూపాయల నిధులకు కొబ్బరి కాయలు కొట్టడం తప్ప రేగా చేసింది శూన్యమని ,దమ్ముంటే ప్రజల సమక్షంలో సమావేశం నిర్వహించి తేల్చుకుందామని పాయం ఆత్మీయసభలో సవాల్ చేశారు. మాజీ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లుపై విప్, రేగా..కౌంటర్ ఎటాక్:- నోటికి ఎంత వస్తే అంత మాట్లాడటం సరికాదని..ప్రజలు అంత గమనిస్తున్నారన్నారు. నీ తెలివి తక్కువ తనానికి డిఎంఎఫ్‌టి ఫండ్స్ 100 కోట్లు ప్రజలు నష్ట పోయారని, రిటన్‌గా 100కోట్లు ఎస్‌డిఎఫ్ ఫండ్స్ తెచ్చానని అది నా దమ్ము అంటూ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ విప్, రేగా స్పందించారు. పాయం అబద్దాల, అవినీతి మనిషి అన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలంగాణ ప్రజలు ఆలోచన చేయాలని..ఉద్యోగాలు ఇచ్చే ప్రభుత్వం కావాలా, ఉన్న ఉద్యోగాలు ఉడపికే ప్రభుత్వం కావాలో యువకులు, ప్రజలు ఆలోచన చేయాలని సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

## ఖమ్మం సభ విజయవంతం చేయాలి

**-మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

***మణుగూరు, ప్రభాతవార్త, జనవరి16:***



ఈ నెల 18న ఖమ్మంలో జరగబోయే బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో జరిగే సభకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఈ సభకు సీఎం కేసీఆర్‌తోపాటు ఇతర రాష్ట్రాల సీఎంలు, ఆయా పార్టీల జాతీయ నాయకులు వస్తున్నందున విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, బొలిశెట్టి నవీన్, ఆర్.వెంకటరెడ్డి, ఎం.సాగర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువుమందు సింగారంలో క్రీడాపోటీలు

***మణుగూరు, ప్రభాతవార్త, జనవరి16:***

సంక్రాంతి సంబురాల్లో భాగంగా సోమవారం మండల పరిధిలోని విప్పల సింగారం గ్రామపంచాయతీ పరిధిలో నవీన్ ఆర్మీ నవీన్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబురాల సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువత విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలు మానసికోల్లాసానికి ఎంతో దోహదం చేస్తాయన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. క్రీడాకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


# నిఘా నీడలో మణుగూరు

**-లాఠీకంటే టెక్నాలజీతోనే ఫలితాలు**

**-అనుమానిత ప్రదేశాలల్లో సీసీ కెమెరాలతో నిఘా**

**-సబ్ డివిజన్ అధికారి ఎస్‌వి,రాఘవేందర్‌రావు, సిఐ ముత్యం రమేష్**

***మణుగూరు రూరల్,జనవరి 16 ప్రభాతవార్త:***



లాఠీ కంటే టెక్నాలజీతోనే మెరుగైన ఫలితాలు రాబడుతున్నారు మణుగూరు పోలీసులు. గతంలో మాదిరిగా లాఠీలకు పని చెప్పడం, నేరస్తుల నోటి నుంచి నిజాలు కక్కించడం వంటి పద్దతులకు ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆధునిక పరిజ్ఞానంతో కేసులను చేదిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని ప్రధాన కూడలల్లో, అనుమానిత ప్రదేశాలలో సుమారు 100కు పైగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం పోలీసుల పర్యవేక్షణలో ఉన్నాయని సబ్ డివిజన్ అధికారి ఎస్‌వి, రాఘవేందర్‌రావు, సిఐ, ముత్యం రమేష్‌లు సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. నేరాల చేదన ,నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. ఇటీవల మండల కేంద్రంలో రోడ్డుప్రమాదాలు, దొంగతనాలు, చోటు చేసుకుంటున్నాయి. ఆయా కేసులలో నిందితులను (మూడో కన్ను) సీసీ కెమెరాల ద్వారా త్వరితగతిన గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ మధ్య కాలంలో అనేక కేసులను పోలీస్‌శాఖ సాంకేతికతపై ఆధారపడి ఎన్నో ముఖ్యమైన కేసులను చేధించడం జరిగిందన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది ఎ ో లీ స ౕ ం ల త ో న వ ా న వ ం న్నా ర ౦ ం.



**మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం సీసీ కెమెరాలపై దృష్టి సారించాలి:**

మణుగూరు సింగరేణి కాలరీస్ యాజమాన్యం సిసి కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పివీ కాలని, బొంబాయికాలనీ, కూనవరం, రైల్వే గేట్ తదితర ప్రాంతాల్లో సింగరేణి యాజమాన్యం ఎలాంటి అంవాఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా సిసి కెమెరాలు ఏర్పాటుకు చోరవ చూపాలని సిసి కెమెరాల వల్ల నేరాల పరిశోధన వేగంగా జరిగే అవకాశం ఉంటుందని డిఎస్పీ రాఘవేంద్రర్‌రావు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ప్రతి ఒక్కరు తమ షాపుల ముందు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలను అదుపు చేయడమే కాకుండా వారి మోబైల్‌ఫోన్ ద్వారా ఎక్కడి నుంచైనా ఎప్పుడైనా చూసుకునే సాంకేతికత ఇప్పుడు అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్రజలు నేరాల నియంత్రణకు తమవంతు భాధ్యతగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు కోరుతున్నారు.

# కేసీఆర్ వల్లే అన్ని రంగాల్లో అభివృద్ధి: వెంకట్రావ్

ఇల్లెందు, ప్రభాతవార్త : చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్రంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని టీబీజీకెస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు అన్నారు. సోమవారం ఇల్లెందులోని సింగరేణి గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మట్లాడారు. సింగరేణిలో తెలంగాణ ఉద్యమ సమంలో కోల్పోయిన తల్లిదండ్రుల ఉద్యోగాలను రాష్ట్రం ఏర్పడ్డాక ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని తెలిపారు. సింగరేణి సంస్థలో సీఎం కేసీఆర్ వల్ల కోల్ ఇండియాలో లేని డిమాండ్లను సాధించుకోవడం జరిగిందని తెలిపారు. టీబీజీకే ఎస్ గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో చొరవ చూపుతున్నారని తెలిపారు. 1981లో తల్లి కొడుకుల ఉద్యోగాలను జాతీయ సంఘాల వల్ల కోల్పోవడంతో 20 ఏళ్ల తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల తిరిగి సాధించుకోవడం గర్వకారణమన్నారు. ఎంతతో మంది ముఖ్యమంత్రులు మారినా సింగరేణిని పట్టించుకోలేదని తెలిపారు. 2018 మార్చి నుంచి మెడికల్ అండ్ పిట్ అయిన కార్మికులు కారుణ్య నియామకాల కొరకు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు 96 కార్పోరేట్ మెడికల్ బోర్డులలో 18 వేల మంది



కార్మికులు హాజరు కాగా 12 వేల మంది కార్మికుల వారసులకు ఉద్యోగాలు రావడం జరిగిందని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల కోరికపై క్వార్టర్లలో ఏసీ సౌకర్యం ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే సాధ్యమైందన్నారు. సకల జనుల సమ్మె ఇంక్రిమెంట్ ఇప్పించడం గర్వకారణమని తెలిపారు. గతంలో కార్మికుని తల్లిదండ్రులు అనారోగ్యంతో బాధపడితే సింగరేణి వైద్యశాలలో చికిత్స నిర్వహించే వారని, ప్రస్తుతం కార్పోరేట్ వైద్యం అందించడం జరుగుతుందని తెలిపారు. కార్మికుల సొంత ఇంటి కొరకు బ్యాంకుల్లో తీసుకున్న రుణం రూ.10 లక్షలకు వడ్డీని సంస్థ చెల్లించడం జరుగుతుందని వివరించారు. సింగరేణి చరిత్రలో వికలాంగులకు ఉద్యోగాలు ఇప్పించిన ఘనత టీబీజీకెస్‌దేనని స్పష్టం చేశారు. సర్థ లాభాల వాటాను ప్రతి సంవత్సరం పెంచడం జరుగుతుందని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాల వయోపరిమితి 35 నుంచి 40 ఏళ్లకు పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సంస్థలో కార్మికులకు రెండు పేర్లు ఉన్న వారి పట్ల యాజమాన్యం సుముఖంగా ఉందని, లీగల్ సమస్యల వల్ల పరిష్కారం కొంత జాబిత జరుగుతుందని, సంస్థ ఉన్నత క ఆలం డిపెండెంట్ ఉద్యోగాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నవంబర్ నెలలో గోదావరిఖని వచ్చినప్పుడు సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేసే హక్కు కేంద్ర ప్రభుత్వానికి లేదని, రాష్ట్ర ప్రభుత్వ వాటా 51 శాతం ఉన్నదని చెప్పి ప్రవేటీకరణ చేసేందుకు వేలంపాట నిర్వహించడం ఏంటని ప్రశ్నించారు. సంస్థను ప్రవేటీకరణ చేస్తే ప్రతి ఒక్కరూ అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. మైన్ ప్రమాదంలో కార్మికుడు చనిపోతే వారసులకు వయసుతో సంబంధం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. కార్మికుల శ్రేయస్సే టీబీజీకేఎస్ లక్ష్యమన్నారు. సింగరేణిలో గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలని ముందుగా లేఖ రాసినట్లు ఆయన తెలిపారు. జనవరి 20న కొత్తగూడెంలో డైరెక్టర్ పాతో చర్చలు ఉన్నాయని, మరిన్ని కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 18న ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు సింగరేణి కార్మికులు సైతం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో ఇల్లెందు ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, నాయకులు గౌస్‌మియా, బోల కుమార్‌సింగ్, ఈసాల రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ఇల్లెందు వార్త

## పోలీసు ఉద్యోగాల రాత పరీక్షకు ఉచిత శిక్షణ : జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో పోలీసు ఉద్యోగాల రాత పరీక్షకు సింగరేణి యాజమాన్యం ఉచిత శిక్షణ ఇస్తుందని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. గత రెండు నెలలుగా సింగరేణి యాజమాన్యం ద్వారా ఇల్లెందు ఏరియాలో పోలీసు ఉద్యోగ అభ్యర్థులకు ఉచితంగా దేహదారుఢ్య శిక్షణ ఇచ్చిందని, దీని ద్వారా ఇల్లెందు ఏరియాల పరిధిలో విక్షణ తీసుకున్న వారిలో 83 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. వారికి తుది రాత పరీక్ష కొరకు శిక్షణ ఇచ్చేందుకు సింగరేణి సంస్థ మళ్లీ ముమ్మర ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా తుది రాత పరీక్షకు శిక్షణ పొందేందుకు అర్హత, ఆసక్తి కలిగిన వారు తమ దరఖాస్తులను ఈ నెల 21వ తేదీలోపు జీఎం కార్యాలయంలోని సేవా సమితి నందు అందజేయాలని జీఎం కోరారు.

## కంటివెలుగుపై కొమరారంలో ప్రచారం



ఇల్లెందు, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఇల్లెందు మండలం కొమరారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు, ఇళ్లకు వెళ్లి కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ వైద్య సిబ్బంది ప్రచారం నిర్వహించారు.

# నియోజకవర్గ సమస్యలపై మంత్రితో ఎమ్మెల్యే చర్చ

ఇల్లెందు, ప్రభాతవార్త : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మంలో ఈనెల 18న నిర్వహించే జాతీయ స్థాయి బహిరంగ సభలో భాగంగా చర్చించేందుకు వెళ్లిన ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావుతో



సోమవారం పలు అంశాలపై చర్చించారు. ఇల్లెందు నియోజకవర్గంలోని ఆరోగ్య శాఖకు సంబంధించిన సమస్యలతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి ఆర్థిక శాఖ ద్వారా నిధుల కేటాయింపుపై చర్చించినట్లు తెలిపారు.

## రంగులతో ముగ్గులు వేసిన ఎమ్మెల్యే



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సోమవారం తన సొంతింటి వాకిట సంక్రాంతి పండగ సందర్భంగా రంగురంగులతో ముగ్గులు వేశారు. టేకులపల్లి మండలం దాస్‌తండాలోని తమ స్వగృహం వాకిట రంగురంగులతో ముగ్గులు వేసి గొబ్బెమ్మలను అలంకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ, టేకులపల్లి మండల ప్రజలకు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# ద్విచక్ర వాహనంపై శబరిమలైకి యాత్ర

*- 1366 కిలోమీటర్ల ద్విచక్ర వాహనంపై ప్రయాణం- అయ్యప్పను దర్శించుకున్న నటరాజ్ బృందం*

ఇల్లెందు, ప్రభాతవార్త : 52 రోజుల అయ్యప్ప దీక్ష అనంతరం ద్విచక్ర వాహనంపై శబరిమలైకి పయనం. మూడు రోజుల్లో అక్కడికి చేరి స్వామిని దర్శించుకున్న భక్త బృందం.. ఇల్లెందు నియోజకవర్గం టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన ఆరుగురు అయ్యప్ప భక్తులు అనుగోజు నటరాజ్, బిలియా, సంతులాల్, రామస్వామి, శోభన్, సాయిలు మూడు ద్విచక్ర వాహనాలపై ఇద్దరేసి ఇరుముడితో ఈనెల 9 కేరళ రాష్ట్రంలోని శబరిమలైకి బయలుదేరారు. 9న మధ్యాహ్నం బయలుదేరి ఏడు గంటలకు విజయవాడ చేరుకొని అక్కడ బస చేశారు. పదో తేదీని విజయవాడ నుంచి శ్రీకాళహస్తి వరకు 400 కిలోమీటర్ల ప్రయాణం చేశారు. 11న



శ్రీకాళహస్తి నుంచి ప్రయాణం చేసి శ్రీరంగనా థున్ని దర్శించుకొని ఆ తర్వాత శ్రీరంగం నుంచి కేరళకు బయలుదేరారు. కేరళలోని కుమిలి ఘాటుకు చేరుకొని కుమిలి ఘాట్ నుంచి 174 కిలోమీటర్ల పర్వత శ్రేణుల్లో అతిపెద్ద ఘాటీలలో ప్రయాణం చేసి 12న శబరిమలైకి చేరుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ నాలుగు రాష్ట్రాల గుండా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసి 13న పదునెటాంబడి అధిరోహించి శబరిబల అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకున్నారు. 14న మకరజ్యోతిని దర్శించుకొని తిరుప్రయాణం చేపట్టారు. వీరి ప్రయాణంలో ఆంధ్రా, తమిళనాడు, కేరళలో మధ్య, మధ్యలో వీరి ప్రయాణాన్ని చూసినవారు వీరికి విడిది కూడా ఏర్పాటు చేసి అల్పాహారాలు, మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేసినట్లు గురుస్వామి నటరాజ్ తెలిపారు. మొత్తం 1366 కిలోమీటర్ల ప్రయా ణంలో ఎలాంటి ఆటంకం లేకుండా ప్రయాణం చేయడం సంతోషంగా ఉందన్నారు. దైవం పట్ల విశ్వాసంతో ఉన్నామని, తమ ప్రయా ణంలో సహకరించిన బేతంపూడి, వెంకట్యా తండా, టేకులపల్లి గ్రామస్తులకు అయ్యప్ప భక్త బృందం ధన్యవాదాలు తెలిపారు.

## పోడు భూములకు పట్టాలు అందజేయాలి




గుండాల, జనవరి 16 ప్రభాతవార్త : ఎన్నో యేళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు అందజేయాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ జిల్లా నాయకులు ఎంపిపి ముక్తి సత్యం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు సాగు చేసుకుంటున్న రైతుల నుండి ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం రైతులకు పట్టాలు ఇవ్వడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వం అర్హులైన పోడు రైతులకు పట్టాలు అందజేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సంవత్సరం మిర్చి సాగుచేస్తున్న రైతులకు పంట బీడపీడలు సోకి వేసిన పంట నష్టపోయారని వ్యవసాయశాఖ అధికార్లచే సర్వే నిర్వహించి నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వై వెంకన్న, వర్షా రవి, ఈసం మంగన్న, పెంటన్న, లాలయ్య, కృష్ణ, బాబు, నర్సింహారావు, రమేశ్, ఎల్లన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జేకే ఉపరితలగనిలో భద్రతపై అవగాహన

ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి వ్యాప్తంగా ఈనెల 16 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న పని స్థలాలలో వ్యక్తిగత భద్రత, బాధ్యత అనే అంశంపై ఇల్లెందు ఏరియా జేకే ఉపరితలగనిలో ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధులలో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని, తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపి, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, పని స్థలంలో ఏకాగ్రతతో పని చేయాలని, రక్షణే న రథథమం, రక్షణే ఎల్లప్పుడు, రక్షణే చివరి వరకు అనే నినాదంతో ముందుకు సాగాలని, మన లక్ష్యం ప్రమాద రహిత సింగరేణి అని రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని



తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గని మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, సేఫ్టీ అధికారి శివప్రసాద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్య క్షుడు ఎస్.రంగనాథ్, పిట్ కార్యదర్శి సంజీవ రావు, ఆఫ్ లోడింగ్ సిబ్బంది

# రైతులకు ఘనంగా సన్మానం



*దమ్మపేట రూరల్ ప్రభాతవార్త :*
తెలుగువారి ప్రధాన పండుగ సంక్రాంతి సంబరాలలో బాగంగా గత వారం రోజులుగా మండల ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా వేడుకలు జరిపారు. సోమవారం చివరి రోజు సందర్భంగా మహిళలకు రంగవల్లికల పోటీలు నిర్వహిస్తున్నారు. అలాగే సంక్రాంతి పండుగ అంటే రైతులకు పెద్దపండుగ వంటిది కాబట్టి పట్టణంలో అత్యధికంగా వరి సాగు చేస్తున్న సామాజిక రైతులను గుర్తించి వారికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా మండల ఆర్యవైశ్య సంఘం అద్యక్షుడు పసుమర్తి రామభద్రం మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలను నిర్వహించడం మండలంలో మొట్టమొదటి సారి ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ సభ్యులతో నిర్వహించామని తెలిపారు. రాబోవు ముందు సంవత్సరాలలో అన్ని వర్గీయులవారికి అవకాశం ఉంటుందని అన్నారు. హిందూ సాంప్రదాయాలను ప్రోత్సహించేందుకు స్వతహాగా ముందుకు వస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులను ఆయన అభినందించారు. పండుగ సమయాలలో గ్రామాలలో సంబురాలు నిర్వహించడం వలన ఒకరిపై ఒకరికి ప్రేమానురాగాలు ,మమకారాలు పెరగడంతో మానవసంబందాలను పెపొందించు కోవచ్చునని అన్నారు. ప్రతి ఏడాది విజయదశమి, గణపతి నవరాత్రుల వలెనే సంక్రాంతి వేడుకలను కూడా ఇకపై ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. దాదాపుగా ధనుర్మాస ఉత్సవాల ప్రారంభం నాటి నుండి దాదాపుగా నెల రోజులుగా వేణుగోపాలస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. గోదాదేవి కళ్యాణంలో మహిళలు భక్తి శ్రద్దలతో పాల్గొని విజయవంతం చేశారన్నారు. చివరి రోజున మహా అన్నదానం లో భక్తులు అధికంగా పాల్గొన్నారని,సుదర్శన హోమాలు ఉచితంగా నిర్వహించిన పట్టణానికి చెందిన ప్రముఖ వేదపండితులు కామవరపు పురుషోత్తమశాస్త్రి తనయులు విజయమారుతీ శర్మకు వేణుగోపాల స్వామి కమిటీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి రామభద్రం, వాసవీక్లబ్ అధ్యక్షుడు పసుమర్తి సత్యనారాయణ, గ్రామ పెద్దలు వైస్‌యంపిపి దారా మల్లిఖార్జునరావు, వైస్ సర్పంచ్ దారా యుగందర్, అత్యం శేఖర్, చిన్నశెట్టి సత్యనారాయణ, చిట్టిబాబు, కంచర్ల వాసు, శీమకుర్తి ప్రసాద్, భీమవరపు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.




## మృతి చెందిన తోటి స్నేహితుని కుటుంబానికి సాయం



*రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:*
రాజాపేట మండలం రెనికుంట గ్రామంలో చనిపోయిన తోటి మిత్రుడు ఆడెపు బాలరాజు కుటుంబానికి సోమవారం 10,016 రూపాయల నగదు మూడు నెలలకు సరిపడా రేషన్, అతని కూతురికి సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఒక లక్ష యాభై వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ ఫిక్స్ చేశారు. ఇది 1998/99 బ్యాచ్ విద్యార్థిని విద్యార్థుల కృషి అని తమ బ్యాచ్‌లో తోటి వారికి సహకారం అందిస్తామన్నారు.

## గణేష్ కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ సాయం



*రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:*
రాజాపేటకు చెందిన గుర్రం గణేష్ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని సోమవారం గొంగిడి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గొంగిడి ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబ సభ్యులు సందిల బాస్కర్‌గౌడ్, సట్టు తిరమలేష్, ఎర్రగోకుల జస్వంత్, బెడిద వీరేశం, గౌటే లక్ష్మన్, ఎర్ర గోకుల రాజు, ఎర్ర గోకుల కృష్ణ, కూతురు లింగం, నర్సింలు, స్వామి, శ్రవణ్ పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

*తుంగతుర్తి, జనవరి 16, ప్రభాతవార్త:*
కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా టీకాల నివారణ అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 18 తేదీన జరిగే కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన ముందస్తు నిర్వహణ సన్నాహక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వమించి మందులతో పాటు అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రంమలో డాక్టర్ నాగు నాయక్, సీహెచ్ఓ సముద్రాల సూరి, పీహెచ్ఎన్ సైదమ్మ, ఎంఎల్హెచ్పీలు డాక్టర్ వాసరి, హెల్త్ అసిస్టెంట్లు గాజుల సోమన్న, నర్సింహచారి, యాదగిరి, డీఈఓలు సంధ్యారాణి, స్రవంతి, ఏఎన్ఎం భారతి, జయ్యమ్మ, పాల్గొన్నారు.

## పల్లెల్లో అంబరాన్నంటిని సంక్రాంతి సంబరాలు



*చిట్యాల రూరల్, జనవరి 16 ప్రభాతవార్త*
ఊరూరా సంక్రాంతి, కనుమ పండుగ సంబరాలను అంబరాన్నంటేలా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంక్రాంతి, కనుమ నేపథ్యంలో గ్రామాల్లో హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, చిన్నారుల పతంగుల సందడితో పాటు వేకువజామునే యువతులు, మహిళలతో కలిసి ఇళ్ల వాకిళ్లలో ముగ్గులు వేసి వాటికి రంగులద్ది గొబ్బెమ్మ లను పెట్టి నవధాన్యాలు పోసి అందంగా తీర్చిదిద్దడంతో లోగిళ్లు కళకళలాడాయి. దీంతో యువతులు, మహిళలు ఇంటి ముంగిట వేసిన ముగ్గులు చూసి మురిసిపోయారు. కుటుంబ సభ్యులతో చిన్నా పెద్ద సంతోషంగా గడిపారు.

## ఇంటింటా సంక్రాంతి సంబరాలు



*వైరా, జనవరి16,ప్రభాతవార్త:*
వైరా మండలంలో, పట్టణంలో ప్రజలు ఆదివారం సంక్రాంతి పండుగ ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో పండుగ హడావుడితో మూడు రోజులు సందడిగా మారాయి. ఆడపడుచులు అల్లుళ్ళు రాకతో ఇళ్ళు కళకళలాడాయి. అన్ని ఇళ్ళల్లో అరిసెలు, సకినాలు,చక్రాలు అన్ని రకాల పిండి వంటలతో పండుగను ఘనంగా జరుపుకున్నారు. సంక్రాంతి



పర్వదినం ముత్తయిదువులు సంక్రాంతి నోములు నోచుకున్నారు. మండలంలో, పట్టణంలో రంగులు సంక్రాంతి నోము సందడి గరిక ఆవు పేడ నవధాన్యాలు బంతిపూలు సైతంతో చక్కగా ముగ్గులు ప్రతి ఇంటి ముందు వేశారు. మన సంస్కృతి, సాంప్రదాయం అతీతంగా మకర సంక్రాంతి రోజున ఇళ్ళ ముందర రంగురంగులతో యువతులు, మహిళలు ముగ్గులు వేసి వంట వార్పులో పాయసం చేసి అందరికీ పంచారు. పల్లెలు అన్ని కుటుంబ సభ్యులు బందుగణంతో కిటకిటలాడింది. దీంతో పల్లెలో పండుగ ఆనందంగా జరుపుకున్నారు.

## కామేపల్లి గొర్రెల పెంపకదారుల సహాకార సంఘం అధ్యక్షులుగా రామ్మూర్తి

**కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త:** కామేపల్లి గోపాలకృష్ణ ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహాకార సంఘం అధ్యక్షులుగా ముత్తబోయిన రామ్మూర్తి, ఉపాధ్యక్షులుగా ఈర బోయిన నాగేశ్వరారవు, కార్యదర్శిగా అమరబోయిన తిరుపయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.సోమవారం సహకార సంఘ సభ్యులు సమావేశమై ఎన్నికల అధికారి ఉషశ్రీ సమక్షంలో నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అదే విధంగా డైరెక్టర్లుగా జక్కుల శోభారాణి, జక్కుల సుభద్ర, చేపూరి నాగేశ్వరరావు, వరకాల సర్వయ్య, అమరబోయిన గురవయ్య, దాసరి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘ అభివృద్ధికి, సభ్యుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండ కృషి చేస్తామని నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన ముత్తబోయిన రామ్మూర్తి, కార్యదర్శిగా ఎన్నికైన అమరబోయిన తిరుపయ్య తెలిపారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్దిస్తుందన్నారు.

## ఘనంగా గోదా రంగనాధుల కళ్యాణం



*వైరా, జనవరి16,ప్రభాతవార్త:*
వైరా మండలం గొల్లపూడి గ్రామ పొలిమేర్లలోని పురాతన స్వయంభూ నర్సింహక్షేత్రం పులిగుట్టపై గోదాదేవి, రంగనాధ స్వామి వార్ల కళ్యాణం ఘనంగా భక్తుల సమక్షంలో జరిగింది. గొల్లపూడి, పాలడుగు, సీతానగరం, రాపల్లి, గన్నవరం, వైరా పట్టణాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు రవికుమారాచార్యులు, ఆలయ పాలనాధికారి ప్రసాద్, ఆలయ ఉద్యోగి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో శేషభట్టార్ రఘునాదాచార్యులు ఈ కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. గొల్లపూడి లక్ష్మీనర్సింహ భజన మండలి బాధ్యులు వీసం వెంకయ్య, జివి.సూర్యప్రకాశ్‌రావు, గుణసుందరి, మిట్టపల్లి స్వాతి,కొత్తపల్లి వెంకటలక్ష్మిల ఆధ్వర్యంలో భజన గీతాలు ఆలపించారు.

## కామేపల్లిలో వైభవంగా సంక్రాంతి వేడుకలు



*కామేపల్లి, జనవరి 16 ప్రభాతవార్త :*
కామేపల్లి మండలంలో సంక్రాంతి వేడుకలను ప్రజలు అత్యంత భక్తిశ్రద్దలతో, ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.నూతన సంవత్సరంలో ప్రప్రథమంగా సంక్రాంతి పర్వదినం రావడంతో కోలాహలంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది.పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున నిద్రలేచి తలంటు స్నానాలు చేసి నూతన దుస్తులు ధరించి వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు తమ ఇంటిముందు రంగురంగులతో కూడిన రంగవల్లులు వేసి అందంగా అలంకరించి పండుగ శోభను సంతరింపజేశారు.ఇక చిన్నారులు గాలిపటాలను ఆకాశంలోకి ఎగురవేసి ఆనందాన్ని ఆత్మీయంగా పంచుకున్నారు.భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ప్రజలు గత ఏడాదికంటే ఈ ఏడాది ఘనంగా జరుపుకోవడం జరిగింది.ధరల పెరుగుదల ఉన్నప్పటకి దాని ప్రభావం పండుగపై అంతగా పడలేదు.కామేపల్లి చారిత్రాత్మక శివాలయంలో హనుమాన్ చాలీసా పారాయణం అవధూతేంద్ర భక్త మండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. మద్దులపల్లిలో డివైఎఫ్ఐఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను,ముగ్గుల పోటీలను నిర్వహించారు.

# యువత క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16

యువత పాశ్యాత్య సంసృతిని వదిలేసి తమ ప్రతిభను క్రీడల్లో కనబరచాలని మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య, ఆవుల అశోక్, కారేపల్లి ఎస్ఐ పి రామారావులు అన్నారు. సింగరేణి మండలం టేకులగూడెంలో పివైఎల్, పివో డబు ్ల్యూ, పిడిఎస్‌యు, అరుణోధయ సంఘాల ఆధ్వర్యంలో సం క్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులు అందజేసారు. విదేశీ సంసృతి గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి చెందుతూ నేడు యువత చెడు మార్గంలో పయనిస్తుందన్నారు. మానసిక, శారీరక ధృఢత్వం కలిగిన ఆటలను విస్మరించి నేడు ఆన్‌లైన్ ఆటలకు ప్రాధాన్యత ఇస్తూ తమ జీవితాలను బలిచేసుకుంటున్నారన్నారు. సోషల్ మీడియాలో పబ్జి ఆటతో మానసిక సి ్థతి కోల్పోయి నేడు మానసిక రోగులుగా తయారు అవుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో అనాదిగా వస్తున్న సాంప్రదాయ క్రీడలను అనుసరిస్తూ తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు ఎన్ ఆజాద్, పివైఎల జిల్లా కార్యదర్శి ఎస్వీ రాకేష్, టిపిటిఎఫ్ నాయకులు గుమ్మడి సమ్మయ్య, పాపారావు, కవిత, ఎంఎల్ ప్రజాపంథా మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, టేకులగూడెం సర్పంచ్ తూరపాక అనసూయ, పృదీ ్వ, పవిత్ర, భాస్కర్, లక్ష్మీనారాయణ, రామారావు

# మండలంలో బిఆర్ఎస్ బైక్ ర్యాలీ



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16

ఈనెల 18న జరిగే బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భాబ సభను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బారీ మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి ప్రదాన వీధుల్లో నేతలు, కార్యకర్తలు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్‌లు మాట్లాడుతూ ఈనెల 18న జరిగే బిఆర్ఎస్ ఆవిర్భావసభకు గ్రామాల వారీగా బారీ సంఖ్యలో ప్రజలను తరలించాలన్నారు గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తూ గ్రామ కమిటిలు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరిస్తూ నడుచుకోవాలన్నారు. వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ ఆదేశాల మేరకు మండలం నుండి పదివేలమందికి పైగా ప్రజలను బహిరంగసభకు తరలివెళ్లేలా పనిచేయాలన్నారు ఈ కార్యక్రమంలో రావూరి శ్రీనివాసరావు, అజ్మీర వీరన్న, అడ్డగోడ అయిలయ్య, మండల బిసి సంఘం అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు బిందె రమేష్, మండల బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, మర్సకట్ల రోశయ్య, రాము, తొగర శ్రీను, సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, బానోతు కుమార్, నాయకులు బానోతు వీరన్న (చక్రం) కరణ్‌సింగ్, హనీప్ పాల్గొన్నారు.

# ఉసిరికాయలపల్లిలో ముగ్గుల పోటీలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16

గ్రామంతో తమ కుటుంబానికి విడదీయరాని అనుబంధం ఉందని పర్సా ట్రస్టు చైర మ్‌న్ పట్టాబిరామారావు, విజయలక్ష్మి దంపతులు అన్నారు. ఉసిరికాయలపల్లిలో దమయంతి చారటబుల్ ట్రస్టు సహకారంతో మదర్‌థెరీస్సా యూత్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు పర్సా పట్టాబిరామారావు విజయలక్ష్మి దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ మాట్లాడుతూ 150 సంవత్సరాలకు పైగా తమ కుటుంబం ఉసిరికాయలపల్లి గ్రామంతో విడదీయరాని అనుబంధం పెనవేసుకుందన్నారు. దసరా సందర్భంగా ఉసిరికాయలపల్లి గ్రామం విశిష్టత ఈ ప్రాంతం ప్రజలకు తెలుసున్నారు. నేటి ఆధునిక సమాజంలో పాత తరం సాంప్రదాయాలను కొనసాగిస్తూ భవిష్యత్ తరాల వారికి మార్గ దర్శకంగా నిలుస్తుందన్నారు ప్రతి పండుగ గ్రామీణ సంసృతిని ప్రతిబింబిస్తూ ప్రజల ఆయురా రోగ్యాలను పరిరక్షించే క్రమంలోనే ఉంటుందన్నారు అనంతరం ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పూజశ్రీ, ద్వితీయ బహుమతి ఝాన్సీ, తృతీయ బహుమతి లాకావత్ అరుణ గెలుచుకోగా, కన్సోలేషన్ బహుమతి లాకావత్ రేవతికి అందజేసారు ఈ కార్యక్ర మంలోలాకావత్ చంద్రశేఖర్, రాందాస్ , మోహన్, వాంకుడోతు రాందాస్, భూక్యా కుమార్, పృద్వీరాజ్, శేషుకుమార్ పాల్గొన్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు





కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16

సింగరేణి గ్రామ కమిటి అధ్యక్షులు ఎండి యాకూబ్ ఆలీ ఆధ్వర్యంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద జిల్లాస్తాయి ముగ్గుల పోటీలను గ్రామ మాజీ సర్పంచ్ మండెపూడి రాణి టిడిపి నేతలు సోమవారం ప్రారంభించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ప్రతి ఏడాది స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా మండల కమిటి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలతో పాటు ఇతర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొన్నందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటివరకు తెలుగుదేశం పార్టీకి మంచి ఆదరణ లభిస్తుందని కార్యకర్తల కృషి తోనే నేటికి ఈ పార్టీ పనిచేస్తుందన్నారు. నాటి తెలుగు దేశ ప్రభుత్వ పాలనలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి ప్రస్తుతం కనబడుతున్న అభివృద్ధి నాటి పాలకుల విధానమేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు పోలూరి రామారావు, సీనియర్ నాయకులు చిన్ని శ్రీనివాసరావు, మండెపూడి శ్రీనివాసరావు, కాసాని లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు కంచి రమేష్‌నాయుడు, బొగ్గారపు ముఖర్జీ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, ఎస్‌కె బందెల్లి పాల్గొన్నారు.

# కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16

మండల పరిదిలోని ఉసిరికాయలపల్లిలో గల కోటమైసమ్మ ఆలయంలో ఆదివారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ నెల 18న జరిగే బిఆర్ఎస్ పార్టీ తొలి సభ విజయవంతం కావాలని రాబోయే ఎన్నికల్లో మరోసారి అధికారం చేపట్టాలని కోరుతూ ప్రత్యేక పూజలను మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆద్వర్యంలో పూజారి కైలాస్ శర్మ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తోటకూరి పిచ్చయ్య, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సర్పంచ్‌లు బానోతు కుమార్, ఇస్లావత్ సుజాత, నాయకులు అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, సుడిగాలి భిక్షమయ్య భూక్యా రాంకిషోర్, ఎర్రబెల్లి రఘు, షేక్ గౌస్‌పాషా, జాల సాంబ, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు సక్రు, కరణ్‌సింగ్, చినుముల నాగేంద్రబాబు పాల్గొన్నారు.




# గాదెపాడులో ముగ్గుల పోటీలు



కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16

మండల పరిదిలోని గాదెపాడు పంచాయతీలో సర్పంచ్ కేలోతు స్వప్న, దాచేపల్లి కిష్టారెడ్డి, నానబాల మల్లయ్య ఆధ్వర్యంలో సం క్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహించారు. ఆదివారం విజేతలకు ఎంపిపి మాలోతు శకుంతల, మండలపార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఎంపిటిసి బూక్యా సోనీలు బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరక్టర్ డేగల ఉపేందర్, మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యర్రబెల్లి రఘు, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజీద్‌పాషా, రాంకిషోర్‌నాయక్ పాల్గొన్నారు.

## కంటివెలుగు ఏర్పాట్లు పూర్తి -నేటి నుంచి గ్రామాల్లో సోషల్ ఆడిట్

కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 16



కంటి వెలుగు పథకానికి సంబందించి మండలంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపిడివో ఎం చంద్రశేఖర్ అన్నారు కారేపల్లి ఎంపిడివో కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 19 నుండి జూన్ 21వరకు కొనసాగుతుందని అన్నారు ఈనెల 18న సిఎం కెసిఆర్ అధికారికంగా ప్రారంభించిన తరువాత 19నుండి ప్రోటోకాల్ నిబంధనలు పాటిస్తూ సింగరేణి మండలంలో ప్రారంభించటం జరుగుతుందన్నారు. జనవరి 19న మాదారం, అప్పాయిగూడెంలలో రెండు వైద్యబృందాలచే కంటి పరీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. మే 11 నుండి జూన్ 21వరకు మండలంలో 3 వైద్యబృందాలచే కంటి వెలుగు పథకం నిర్వహిస్తారన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నిర్ణీత షెడ్యూల్డ్ ప్రకారం కంటి వెలుగు పరీక్షలు జరుగుతాయన్నారు. మాదారంలో 19నుండి ఫిబ్రవరి 1వరకు, బాజుమల్లాయిగూడెంలో జనవరి 24 నుండి 31వరకు, బజ్జాతండాలో ఫిబ్రవరి 1నుండి 6, మంగలితండాలో పిబ్రవరి 2నుండి 6, బాగ్యనగర్‌తండాలో పిబ్రవరి 7నుండి 27, మాణిక్యారంలో 7నుండి 13, మొట్లగూడెంలో 14 నుండి 16, చీమలపాడులో మార్చి 3 నుండి 10వరకు, పేరుపల్లిలో మార్చి 6నుండి 20వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంకు సంబందించి సోషల్ ఆడిట్ 2019-2022 వరకు పూర్తి అయని పనులకు సంబందించి పంచాయతీలలో సిఆర్‌పిల పర్యవేక్షణలో సోషల్ ఆడిట్ జరుగుతుందన్నారు.

## కుట్టుమిషన్, చక్రాలు బండి వితరణ

వైరా, జనవరి16, ప్రభాతవార్త:




వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, చంద్రకళ దంపతుల కుమార్తె డాక్టర్ చిరంజీవి కాపా లోహిత పుట్టినరోజు పురస్కరిం చుకొని నిరుపేద మహిళ విమలకు కుట్టుమిషన్, నిరుపేద పండ్ల వ్యాపారి రమేష్‌కి తోపుడు బండి, ఆర్థిక సహాయాన్ని మురళీకృష్ణ అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, పెరుమాళ్ళ కృష్ణమూరినత, మాదినేని సునీత, పెనుగొండ ఉపేంద్రరావు, మిట్టపల్లి సత్యంబాబు, గజ్జల కృష్ణమూర్తి, చక్రవర్తి, కొల్లా రాంబాబు, ఉయ్యూరు రామకృష్ణ పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభకు జన సమీకరణ ఏర్పాట్లపై సమావేశం



*తల్లాడ, జనవరి 16, ప్రభాతవార్త*

ఖమ్మంలో ఈ నెల 18న జరగనున్న బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు జన సమీకరణ ఏర్పాట్లపై ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, పెద్ది సుదర్శన్‌రెడ్డిలు సోమవారం తల్లాడ పట్టణ, జోనల్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. తల్లాడ సొసైటీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించే బహిరంగ సభకు తల్లాడ మండలం నుంచి వివిధ గ్రామాల నుండి సభకు భారీగా జనాభా తరలివచ్చేటట్లు నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని, వారిని తీసుకొచ్చే వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సభ అయిన తరువాత మళ్ళీ వారిని జాగ్రత్తగా ఇంటికి తీసుకువచ్చే బాధ్యత నాయకులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, రైతుబంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, జోనల్ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, కేతినేని చలపతిరావు, బద్దం కోటిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జివిఆర్, వార్డు మెంబర్ తేళ్ళూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## మూడు తరాలు ఒక్కటైన వేళ



*పెనుబల్లి, జనవరి 16, ప్రభాతవార్త*

సంస్కృతీ సాంప్రదాయాలు, బంధాలు, బంధుత్వాలు, స్నేహాలు కనుమరుగవుతున్న వేళ ఒకే కుటుంబానికి చెందిన మూడు తరాల కుటుంబ సభ్యులు ఒకే చోటకు చేరి ఆనందాలు పంచుకోవడం విశేషం. మండల పరిధిలోని వియం. బంజర్‌కు చెందిన వంగా సీతారామయ్య కుటుంబానికి చెందిన మూడు తరాల వారు సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాలు, చదువుల నిమిత్తం ఉన్న కుటుంబ సభ్యులు చిన్న వయసు నుండి తాతలు, ముత్తాతలు, బామ్మ వయసు వరకు ఉన్న వారంతా వీయం. బంజర్‌కు చేరుకున్నారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకే నివాసం వద్ద సంక్రాంతి పండుగను ఉత్సాహపరంగా జరుపుకున్నారు. సంక్రాంతికి సంబంధించి వంటలను ముఖ్యంగా అరిసెలు, చక్రాలు, పూసలు కుటుంబ సభ్యులు తయారుచేసి, అందరూ తినుబండారాలను స్వీకరించారు. ఈ కంప్యూటర్ యుగంలో భార్య ఒక చోట, భర్త ఒక చోట పిల్లలు, ఒక చోట రకరకాల కారణాలతో దూరంగా ఉంటున్న వేళ ఇలా మూడు తరాల కుటుంబ సభ్యులు ఒకే దగ్గరకు చేరి ఆనందాలు పంచుకోవడం చూడముచ్చటగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు.

## ఆర్యవైశ్య సామూహిక పసుపుబొట్టు



*రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:*

రాజాపేటలోని ఆర్యవైశ్య మహిళలు సోమవారం సామూహిక పసుపుబొట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆర్యవైశ్య మహిళలందరూ కలసి ఒకరికొకరు పసుపుబొట్టు అందజేసి కనుమ పండుగ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయంగా నిర్వహించారు.

## ఇంటింటికి వెళ్లి ఆశీర్వదించిన హరిదాసు భాగ్యలక్ష్మీ

*రాజాపేట, జనవరి 16, ప్రభాతవార్త:*

ధనుర్మాసం ముగింపు సందర్భంగా రాజాపేట పట్టణ కేంద్రంలో సోమవారం మహిళా హరిదాసు భాగ్యలక్ష్మీ ఇంటింటికి వెళ్లి ఆశీర్వదించి దక్షిణా పొం దారు. నెలరోజులుగా వేముకజామున సంకీర్తనలు చేసిన భాగ్యలక్ష్మి చివరి రోజు కీర్తనలతో ఇంటింటికి వెళ్లి సాంప్రదాయ రీతిలో దక్షిణలు పొందింది. ఈ సందర్భంగా రాజాపేటలోని ప్రజలు సుఖసంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా జీవించాలని ఆశీర్వదించింది. దంపతులకు ఆశీస్సులు అందజేసింది.



## కందాల ప్రసాద్ మృతి

*తల్లాడ, జనవరి 16 ప్రభాతవార్త*



తల్లాడ పట్టణ మాల మహానాడు అధ్యక్షులు కందాల ప్రసాద్ గుండెపోటుతో మృతిచెందారు. ప్రసాద్ పెయింటర్‌గా కూడా ఏన్నూరు, తల్లాడ మండల ప్రజలకు సుపరిచితుడు. ప్రసాద్ ఎంతో సౌమ్యుడిగా ఉండేవారు. ప్రసాద్‌కు భార్య, కుమారుడు ఉండగా మాల మహానాడు అధ్యక్షుడు దామవరపు నరసింహారావు, మర్సకట్ల బాబూరావు, బండిదాసు, దూపాటి భద్రరాజు, గుండ్ల వెంకటేశ్వర్లు, జీవీఆర్, తేళ్ళూరి రఘు, టీఆర్ఎస్ నాయకులు తదితరులు మృతదేహాన్ని సందర్శించి, ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు



*తల్లాడ, జనవరి 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు శీలం శివపార్వతి, సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరు కాగా, ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి వెంకటలాల్, దూపాటి భద్రరాజు, జివిఆర్ రఘు, శ్రీనివాసరెడ్డి, కోడూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిగూడెంలో...మండల పరిధిలోని రెడ్డిగూడెంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం నిర్మల, కోటిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులందజేశారు.




## పోస్టల్ పథకాలపై ఇంటింటా ప్రచారం



*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని తపాలాశాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా 21 పోస్ట్ ఆఫీస్‌లలో ప్రజలకు పోస్టల్ పథకాలపై సిబ్బంది అవగాహన కల్పిసుత్తారు. కల్లూరు మండల పరిధిలోని కల్లూరు, బత్తులపల్లి, గోకారం, చెన్నూరు, ముచ్చారం, లింగాల, పెద్దకోరుకొండి తదితర గ్రామాలలో రికరింగ్ డిపాజిట్లు, సేవింగ్, బ్యాంక్, గ్రామీణ భీమా పథకం, ప్రమాద భీమా పథకం, సుకన్య యోజన పథకం తదితర సంక్షేమ పథకాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తపాలాశాఖ మండల అధికారులు దేవకుమారి, బిపిఎంలు కోటేశ్వరరావు, రమేష్, హరికృష్ణ, పద్మావతి, నారాయణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సభకు సిద్ధం

*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

ఈ నెల 18న ఖమ్మంలో నిర్వహించే సీఎం సభకు కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామపంచాయితీల నుంచి 12 వేల మందిని తరలించేందుకు ఆయా గ్రామపంచాయితీల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో 12 వేల మందిని తరలించేందుకు సిద్ధం చేసినట్లు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్‌లు తెలిపారు. మండలంలోని లారీలు, బస్సులు, ఆటోలు ప్రత్యేక వాహనాలపై 12 వేల మందిని అభిమానులు, కార్యకర్తలను తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన పేర్కొన్నారు. కల్లూరులో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక సమావేశంలో రైతు సమన్వయ సమితి సభ్యులు పసుమర్తి చందర్‌రావు, లక్కినేని రఘులతో పాటు మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కనుమ పండుగ

*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*



కనుమ పండుగను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. కల్లూరులోని శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో గోవులకు, వృషభాలకు భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వ్యవసాయానికి రైతులకు సహకరించే గోవులకు, ఎద్దులను కనుమ పండుగ రోజు శుభ్రంగా కడిగి కొమ్ములను అలంకరించి పూజలు చేశారు. ఈ సందర్భంగా వాటికి పొంగలి నైవేద్యం పెట్టారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామాచార్యులు, ఆలయ పరిపాలకులు ఎస్వీడి ప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని వృద్ధురాలు మృతి

*కల్లూరు, జనవరి 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని చిన్నకోరుకొండి శివారు దారుక బంజర్ గ్రామంలో ఆదివారం ఇంటికి సమీపంలో లంకెల అప్పమ్మ (72) చెత్తను తగులబెడుతున్న సమయంలో ప్రమాదవశాత్తు చీరకు నిప్పు అంటుకోవడంతో కుటుంబీకులు ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యం పొందుతూ సోమవారం మృతిచెందినట్లు ఎఎస్ఐ పుల్లారావు తెలిపారు. బంధువులు రమేష్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

## రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో రాజారామ్‌పేటకు ప్రథమ బహుమతి



*నేలకొండపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):*
సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని సూర్యాపేట జిల్లాలోని శాంతినగర్ నందు హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో రాజారామ్‌పేటకు గ్రామంకు చెందిన యువ క్రికెట్ క్రీడాకారుల టీమ్ ప్రథమ బహుమతిని సాధించి తమ ప్రతిభను ఘనంగా చాటారు. ప్రథమ బహుమతి సాధించిన యువ క్రికెట్ కీడాకారుల టీమ్‌ను సోమవారం రాజారామ్‌పేట గ్రామ సర్పంచ్ కుండా ధనలక్ష్మీ, ఆగ్రామ బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు కుండా శ్రీనివాసరావు ప్రత్యేకంగా అభినందించారు.

## 18న పండితాపురం పశువుల సంత నిలుపుదల

*కామేపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):*
కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని పండితాపురం కృష్ణప్రసాద్ పశువుల సంతను ఈ నెల 18న నిలుపుదల చేస్తున్నట్లు ఆ పంచాయితీ కార్యదర్శి గుగులోత్ నెహ్రూ సోమవారం తెలిపారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఖమ్మం పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ, జిల్లా పంచాయితీ అధికారి ఆదేశాల మేరకు కేవలం బుధవారం సంతను మాత్రమే నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. తదుపరి సంతలు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రైతులు, ప్రజలు, వ్యాపారులు గమనించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

## ఖమ్మం సభను విజయవంతం చేయండి



*కామేపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ నెల 18న ఖమ్మంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బీఆర్ఎస్ సభ విజయవంతానికి పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. సభ విజయవంతం కోరుతూ మండల పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం కామేపల్లి మండల కేంద్రంలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... సభకు గ్రామ గ్రామాన, వాడ వాడల నుండి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులను తరలించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, జిల్లా నాయకులు వడియాల కృష్ణారెడ్డి, భట్టు శంకర్‌నాయక్, కామేపల్లి సర్పంచ్ అజ్మీరా రాందాస్ నాయక్, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ రాందాస్ నాయక్, కామేపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు భూక్యా హేమ్లా, అజ్మీరా బన్సీ లాల్, సూర్య, ఉపాధ్యక్షులు అజ్మీరా కుమార్, జి.రమేష్, వై.కృష్ణ, కె.విజయరాజు, ఏ.రామనర్సయ్య, ఎం.రాము, బి.చిన్న, ఎం.శ్రీనివాస్, కె. ప్రసాద్, ఎన్.గోపాల్‌రావు, టీ.నర్సింహరావు, డి.అనంతరాములు, వీరు, బిచ్చన, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను సందర్శించిన ఎంపీడీవో

**కామేపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):** కామేపల్లి మండల పరిధిలోని ఆరేక్షపురం, రుక్కితండా నర్సరీలను ఎంపీడీవో పీవీఎస్ గుప్తా సోమవారం సందర్శించారు. క్షేత్రస్థాయిలో నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకం, సంరక్షణ, నర్సరీల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పంచాయితీ సర్పంచులు, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశాడు. నర్సరీ పనులను, మొక్కల పెంపకం పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కోరారు.

## ఒంటరి మహిళపై రక్త సంబంధీకులే దౌర్జన్యంగా దాడి



*తిరుమలాయపాలెం, జనవరి 16, (ప్రభాతవార్త) :*
మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో ఒంటరిగా తన పిల్లలతో జీవిస్తున్న తురక చంద్రకళ, తురక వీరభద్రమ్మ అదే గ్రామానికి చెందిన అంత కుటుంబ సభ్యులే విచక్షణారహితంగా మహిళలపై దాడి చేసి విపరీతంగా గాయపరిచిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం బచ్చోడు గ్రామానికి చెందిన తురక దేవదాస్ చంద్రకళకు సుమారు 18సంవత్సరాల క్రితం వివాహం జరగగ కొంతకాలం అన్యోన్యంగా ఉన్న దంపతులు ఇత్తరు పిల్లల తర్వాత వేరే అవిడతో అక్రమ సంబందం పెట్టుకొని ఇద్దరు పిల్లల్ని నన్ను వదిలి 15సంవత్సరాల క్రితం వెళ్ళినప్పటికి నుండి ఇద్దరు పిల్లల కాయ కష్టం చేసుకుని వారిని పెంచుతూ ఆడ కూతురికి ఇటీవలే వివాహం చేశాను. ఇట్టి క్రమంలో తన భర్త అక్రమ సంబంధం పెట్టుకున్న ఆవిడని పెళ్లి చేసుకొని బచ్చోడు గ్రామానికి తీసుకొచ్చి మేము నివాసం ఉంటున్న ఇంటి ఎదురుగా కాపురం పెట్టి ప్రతి రోజు రాత్రి మద్యం సేవించి ఇబ్బందులు గురి చేస్తున్నారు. ఆదివారం ఇంటి పైకి సొంత బావలైన తురక కోటయ్య, తురక నాగయ్య, వెంకయ్య, వారి కుమారులు కార్తీక్ రాము ఆదివారం ఉదయం విచక్షణ రహితంగా మహిళలను చూడకుండా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. ఇట్టి విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాము. గతంలో ఎన్నోసార్లు గ్రామ పెద్దమనుషుల సమక్షంలో ఎన్నోసార్లు పంచాయితీలు నిర్వహించి వారి పద్దతి మార్చుకోవడంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని తురక చంద్రకళ పత్రిక విలేకరులతో మొరపెట్టుకుంది. వారి కుటుంబం నుండి నాకు ప్రాణహాని ఇందని నాకున్యాయం చేయాలని కోరుకుంది.

## వాలీబాల్ క్రీడా, ముగ్గులు పోటీలు



*తిరుమలాయపాలెం, జనవరి 16, (ప్రభాతవార్త) :*
క్రీడలు మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయని డీసీసీబీ డైరెక్టర్ చావా వేణుగోపాల్ కృష్ణ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని చావ వెంకటేశ్వరరావు మెమోరియల్ ఆధ్వర్యంలో క్రీడా, ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలోని విజేతలకు సోమవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చావా వేణుగోపాల్‌కృష్ణ మాట్లాడుతూ... క్రీడలు వల్ల స్నేహభావం నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవచ్చని క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని ఓటమి రేపటి విజయానికి నాంది అని తెలిపారు. నేటి యువత గంజాయి, నార్కోటిక్ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు, జూదానికి దూరంగా ఉంటూ సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొనగ డీఆర్డీఏ పీడీ ఇందుమతి, శ్రీపూజ హాస్పటల్ చైర్మన్ చీర్రా బాబురావు, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.
గెలుపొందిన విజేతలకు చావా వేణుగోపాల కృష్ణ చేతుల మీదుగా షీల్డ్ బహుమతులతో పాటు నగదును ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంటా నిర్మల కృష్ణ, సొసైటీ డైరెక్టర్ చావా విజయలక్ష్మీ, చావా వెంకట్రావు, నిర్వాహకులు గద్దల విజయ్, చావా రాజేష్, చావా యూత్ సభ్యులు గగ్గల చందు అగస్టిన్, శోభన్‌బాబు, శేష, పిచ్చయ్య, రాము, కొండలరావు, చందు, మురళి, మన్నెపల్లి జనార్దన్ పాల్గొన్నారు.




## త్వరితగతిన విత్తనాలు నాటే పనులను పూర్తి చేయండి



*నేలకొండపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):*
నర్సరీల బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి అయిన బెడ్స్‌లలో విత్తనాలను నాటే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. సోమవారం రాజేశ్వరపురం, శంకరగిరితండా గ్రామ పంచాయతీలలోని నర్సరీలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అలాగే, ఈ నెల 18వ తేదీన వివిద గ్రామాలలో ప్రారంభించనున్న కంటి వెలుగు కేంద్రాలను ఆయన సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ఈసి శేషగిరిరావు, హెల్త్ సూపర్‌వైజర్స్, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అధికార లాంచనాలతో వీరబాబు అంత్యక్రియలు



*నేలకొండపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):*
ఖమ్మం పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మంగ్రాజుపల్లి గ్రామంకు చెందిన తోళ్ళ వీరబాబు అనారోగ్యంతో ఆదివారం ఖమ్మం నగరంలో మృతి చెందారు. మృతుడు వీరబాబుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో పీస్‌గార్డ్ ఆఫ్ హానర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు, బి.మోహన్‌రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మృతుడు తోళ్ళ వీరబాబు మృతదేహంను పోలీసు అధికార లాంచనాలతో మంగ్రాజుపల్లి గ్రామంకు తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు హెడ్‌కానిస్టేబుల్ సుందరరావు, కానిస్టేబుల్స్ సిహెచ్.రామకృష్ణ, మహేష్, వెంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత



*నేలకొండపల్లి, జనవరి 16 (ప్రభాతవార్త):*
పిఒడబ్ల్యూ, ఐఎఫ్‌టియు, పిడిఎస్‌యు, పివైఎల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని కొలికపొంగు వెంకటేశ్వర్లు నగర్ నందుమహిళలకు నిర్వహించిన ముగ్గులు, కర్రీల పోటీలలో విజేతలయిన మహిళలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ కార్యదర్శి సివై పుల్లయ్య, పిఒడబ్ల్యూ జిల్లా కార్యదర్శి జాన్సీలక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షురాలు ఆవుల మంగతాయి, మండల అధ్యక్షురాలు శీలం నాగమణి, సామాజిక కార్యకర్తలు కనకపూడి రవి, పసుమర్తి శ్రీనివాస్, ఐఎఫ్‌టియు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 19 నుంచి కంటి వెలుగు కార్యక్రమం

**- రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు**



**కొత్తగూడెం, జనవరి 16 - (ప్రభాతవార్త):** ఈ నెల 19వ తేదీన ఉదయం 9 గంటల నుంచి అన్ని జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించాలని రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం ఖమ్మంకలెక్టరేట్ నుంచి సీఎస్ శాంతికుమారి, డీజీపీ అంజనీకుమార్, వైద్య ఆరోగ్యశాఖా ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, కమిషనర్ శ్వేతా మహంతి, హైదరాబాద్ బీఆర్కె భవన్ నుంచి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... కంటివెలుగు క్యాంపుల నిర్వహణ పట్ల తీసుకోవాల్సిన చర్యలను మంత్రి వివరించారు. సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా 2వ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని చేపడుతున్నారని, చాలా ప్రాధాన్యత కార్యక్రమం అని చెప్పారు. పకడ్బందీగా అమలు చేయాలని మంత్రి సూచించారు. ఈ నెల 18వ తేదీన సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని, తదుపరి అన్ని జిల్లాల్లో జనవరి 19న ఉదయం 9 గంటలకు మంత్రులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, జెడ్పీ చైర్మన్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు వారి పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించాలని మంత్రి పేర్కొన్నారు. జిల్లాల్లో కలెక్టర్, డీఎంహెచ్‌వో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉదయం 8.45 గంటల వరకు తప్పనిసరిగా బృంద సభ్యులు క్యాంపు ఉన్న ప్రదేశాలకు చేరుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కంటివెలుగు క్యాంపులు విజయవంతం అయ్యేందుకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆర్‌పీలు, వీవోఏలను భాగస్వామ్యం చేయాలన్నారు. కలెక్టర్ అనుదీప్, డీఎంహెచ్‌వో శిరీష, డీఎస్పీ వెంకటేష్‌బాబు, డీపీవో రమాకాంత్, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకువచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## అర్జీలను పరిశీలించి అర్హులకు రుణాలు మంజూరు చేస్తున్నాం

**-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్**



**భద్రాచలం(ఐటిడిఏ), ప్రభాతవార్త:** అర్జీలను పరిశీలించి అర్హులకు రుణాలు మంజూరు చేస్తున్నామని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి, ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం డేవిడ్‌రాజ్ అన్నారు. సోమవారం సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ప్రాజెక్ట్ అధికారి అధికారిక పనులపై వెళ్లినందున, పరిపాలన అధికారి భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ రమాదేవితో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ఐటిడిఏ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎక్కువ శాతం అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ రుణాలు, వ్యక్తిగతంగా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక పరమైన రుణాల కొరకు, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కొరకు, కరెంటు, బోరు, మోటారు, ఫ్యాన్సీ స్టోర్, కిరాణా షాపుల కొరకు, అర్జీలు పెట్టుకున్నారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ సురేష్‌బాబు, ఐటీడీఏ విభాగం చెందిన రాందాస్, చలపతి శ్రీనివాస్, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో ప్రముఖులు



**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ప్రొఫెసర్ దీపాంకర్, వారి బృందం సంక్రాంతి పండుగ పర్వదినం పురస్కరించుకుని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం స్వామి వారి దర్శనానికి వచ్చిన ప్రొఫెసర్ల బృందానికి దేవస్థానం పర్యవేక్షకులు స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం వద్ద పూజలు చేసిన అనంతరం స్వామివారి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం లక్ష్మీ తాయారు అమ్మవారిని, ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. అర్చక స్వాములు వారికి స్వామి వారి శాలువాలతో సత్కరించి స్వామి వారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ప్రొఫెసర్ల బృందం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా మందిరమును, ముత్యాలమ్మ తల్లి మందిరమును దర్శించుకున్నారు. సాయిబాబా మందిరానికి వచ్చిన ఈ బృందానికి దేవస్థానం సభ్యులు ఘనంగా స్వాగతం పలికి, స్వామి వారి, అమ్మవారి వస్త్రాలను, తీర్థప్రసాదాలను అందించారు. ప్రొఫెసర్ల బృంద ము సభ్యులు దీపాసిస్ బి.సాయి, దుర్గేష్‌ప్రసాద్‌సాహూ, నిషాకర్ సాహూ, శశాంక శేఖర్ పండ, కత్తి శ్రీనివాసరావు, సాయిబాబా దేవస్థానం సభ్యుడు వెంకటేశ్వర్లు, భద్రాచలం ఏటిడివో నర్సింగ్‌రావు, పీఏ సిసి గణేష్ పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు ఉప్పెనలా తరలిరావాలి

**- జన సమీకరణపై ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశం**

**- పాల్గొన్న ఎంపీ నామా, మాజీ మంత్రి తుమ్మల**



**కొత్తగూడెం, జనవరి 16 - (ప్రభాతవార్త):** ఖమ్మంలో ఈ నెల 18వ తేదీన జరిగే బీఆర్‌ఎస్ బహిరంగ సభకు ప్రజలు ఉప్పెనలా తరలిరావాలని ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు పిలుపునిచ్చారు. పాత పాల్వంచలోని ఎమ్మెల్యే నివాసంలో కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఖమ్మంలో జరిగే బీఆర్‌ఎస్ పార్టీ బహిరంగ సభ జన సమీకరణలో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధులు సైనికుల్లా పనిచేయాలని, ప్రతీ ఇంటి నుంచి తప్పక హాజరయ్యేలా చూడాలన్నారు. చారిత్రాత్మకమైన ఖమ్మం సభను విజయవంతం చేయాలని, దేశ రాజకీయాలకు ఖమ్మం సభ మార్గదర్శకం కావాలని అన్నారు. దేశానికి కేసీఆర్ నాయకత్వం కావాలని, దేశానికి తెలంగాణ మోడల్ అభివృద్ధి కావాలని, ప్రాణం ఉన్నంత వరకు వ్యవసాయ బావులకు మీటర్లు పెట్టనివ్వమని చెప్పారు. తెలంగాణ అంటేనే అభివృద్ధి, సంక్షేమం అని అన్నారు. కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక బిల్లును పార్లమెంట్‌లో తీవ్రంగా అడ్డుకున్నట్లు నామా చెప్పారు. అయితే మెజార్టీ ఉందని, పార్లమెంట్‌లో ఆమోదించిందని, కానీ లక్షల మంది రైతులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన చేయడంతో బిల్లును కేంద్రం వాపసు తీసుకుందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య, రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కంచర్ల చంద్రశేఖర్‌రావు, కాపు సీతాలక్ష్మీ, కిలారు నాగేశ్వరరావు, భూక్యా రాంబాబు, బరపటి వాసుదేవరావు, బిందు చౌహాన్, బత్తుల వీరయ్య, వెంకట్రావ్, మండె హన్మంతరావు, కొత్వాల శ్రీనివాసరావు, దిండిగల రాజేందర్, రాజుగౌడ్, సరస్వతి, శాంతి, జగన్, రజాక్, కాసుల వెంకట్, మహిపతి రామలింగం, విశ్వనాథం, కరుణాకర్‌లు పాల్గొన్నారు.

# కంటివెలుగు నిర్వహణలో ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలి



**- జిల్లా కలెక్టర్ అనుదీప్**

**కొత్తగూడెం, జనవరి 16 - (ప్రభాతవార్త):** కంటివెలుగు కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కంటివెలుగు కార్యక్రమం ఈ నెల 18వ తేదీన సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఖమ్మంలో ప్రారంభించనున్నారని, తదుపరి 19వ తేదీన జిల్లాలో ప్రారంభం అవుతుందని అన్నారు. కార్యక్రమం నిర్వహణ గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు ప్రత్యేకంగా టీములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలో 7.90 గంటల మంది 18 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారని, వారందరికీ కంటిపరీక్షలు నిర్వహించేలా చూడాలన్నారు. ప్రతీ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల్లో, కంటివెలుగు టీములు పర్యటించి కంటి పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. 37 గ్రామీణ ప్రాంతాల్లోను, 11 పట్టణ ప్రాంతాల్లోను టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమ నిర్వహణపై ప్రజల నుంచి సలహాలు, ఫిర్యాదులు స్వీకరించేందుకు కలెక్టరేట్‌లో 08744-241950, వైద్యాధికారి కార్యాలయంలో 08744-246655 నంబర్‌తో కంట్రోల్ రూములను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

